# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020

- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 98 | పేజీలు : 08 | బుధవారం | 15-04-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


## బీజేపీ కుట్రలు చేస్తోంది

సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రజాపాలన సాగిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. లోయర్ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి రేవంత్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, తదితర నేతలు పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వాధ్వర్యంలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం ప్రసంగించారు.

పదేళ్ల విధ్వంసం వందేళ్ల నష్టానికి దారి తీసిందని విమర్శించారు. గతంలో చేసిన అప్పులు చెల్లిస్తూ తప్పులు సరిదిద్దుతూ పాలన సాగిస్తున్నామని అన్నారు. గత సర్కారు పాలనతో పోలిస్తే ఈ ప్రజా

## కాంగ్రెస్ వైఫల్యాలపై పోరాట కార్యాచరణ

కేటీఆర్ కీలక ప్రకటన




ఏప్రిల్ 20న కేసీఆర్ అధ్యక్షతన జగిత్యాలలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు కేటీఆర్ వెల్లడి

ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించబోతున్నట్లు ప్రకటన

మే, జూన్ నెలల్లో ప్రత్యక్ష పోరాటాలను ప్రారంభించనున్నట్లు వెల్లడి

2

## అంబేడ్కర్ అసమానతలు లేని సమాజాన్ని కోరుకున్నారు



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసిన కవిత

అంబేడ్కర్ అంటేనే ధైర్యం అన్న కవిత

తెలంగాణ ఏర్పడింది అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే అన్న కవిత

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అసమానతలు లేని సమాజాన్ని కోరుకున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఫోరమ్ ఆధ్వర్యంలో కవిత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు...2 లో

2



2

## బంట్రోతులుగా చూసిందే కాంగ్రెస్ పార్టీ

రేవంత్ రెడ్డి 'బంట్రోతు' వ్యాఖ్యలకు కిషన్ రెడ్డి కౌంటర్

తెలుగు ప్రజలను బంట్రోతులుగా చూసిందే కాంగ్రెస్ పార్టీ అని ఆగ్రహం

ప్రతి రాష్ట్రంలో 50 శాతం సీట్లు పెంచుతామన్నా రాద్ధాంతం ఏమిటని ప్రశ్న

వెంకయ్యనాయుడు, సీపీ రాధాకృష్ణన్ దక్షిణాదివారు కాదా అని ప్రశ్న

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్న తెలంగాణ ముఖ్యమంత్రి

## గురుకుల పాఠశాలలకు శ్రీకారం చుట్టాం

70 నియోజకవర్గాల్లో సమీకృత గురుకుల పాఠశాలలకు శ్రీకారం చుట్టాం: పొంగులేటి

విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్న పొంగులేటి

ప్రత్యేక కల్లూరు నియోజకవర్గం ఏర్పాటు డీలిమిటేషన్ పై ఆధారపడి ఉంటుందని వ్యాఖ్య

సత్తుపల్లి ప్రాంతంలో మూడు పెద్ద ఆసుపత్రులు ఏర్పాటు చేయబోతున్నామని వెల్లడి

2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



## నన్ను కూడా ఇరికించాలని చాలా ట్రై చేశారు



2

వాళ్ల వల్ల కాలేదు: జగ్గారెడ్డి

రేవంత్ రెడ్డిపై బీజేపీ నేతల వ్యాఖ్యలపై జగ్గారెడ్డి ఫైర్

బీజేపీ నేతల వ్యాఖ్యలకు విలువ లేదని మండిపాటు

అన్యాయాన్ని ప్రశ్నిస్తున్న సీఎంను టార్గెట్ చేస్తున్నారని ఆగ్రహం

## కరవు ఏర్పడితే కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం

కరవు ఏర్పడితే దానికి రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం: జీవన్ రెడ్డి

తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మించడంలో ప్రభుత్వం చొరవ చూపడం లేదన్న జీవన్ రెడ్డి

ప్రస్తుత అవసరాలకు మేడిగడ్డను పునరుద్ధరించడం ఒకటే మార్గమని సూచన

తెలంగాణ పునర్నిర్మాణానికి కేసీఆర్ స్ఫూర్తిప్రదాత అని కితాబు



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

తెలంగాణలో భవిష్యత్తులో కరవు పరిస్థితులు ఏర్పడితే దానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి హెచ్చరించారు. జగిత్యాలలో బీఆర్ఎస్ నేత హరిచరణ్ రావు నివాసంలో జరిగిన భేటీ అనంతరం ఆయన మీడియాతో..2 లో



## సంబంధం లేకపోయినా నోటీసులు పంపడం సిగ్గుచేటు

సంబంధం లేకపోయినా కేసీఆర్‌కు నోటీసులు పంపడం సిగ్గుచేటు: సత్యవతి రాథోడ్

సెల్ ఫోన్ల కొనుగోలులో కుంభకోణం జరిగిందన్న సత్యవతి

2

ధైర్యం ఉంటే విచారణ జరిపించాలని సీతక్కకు సవాల్

డైవర్షన్ రాజకీయాల కోసమే కేసీఆర్‌కు నోటీసులు అంటూ ఫైర్

## కవిత ప్రశ్నలకు సమాధానాలు చెప్పు

బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం దోపిడీకి గురైందన్న మహేశ్ గౌడ్

కేటీఆర్ ఏం చేసినా ప్రజలు క్షమించరని వ్యాఖ్య

2

కవిత ద్వారా అన్ని విషయాలు బయటపడుతున్నాయన్న టీపీసీసీ చీఫ్




## ధైర్యం చెప్పేందుకే అలా మాట్లాడారు

అడ్డంగా నరుకుతామన్న ఎమ్మెల్యే వ్యాఖ్యలపై శ్రీధర్ బాబు వివరణ

కార్యకర్తలను బెదిరిస్తే అడ్డంగా నరుకుతామన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

కార్యకర్తలకు ధైర్యం చెప్పేందుకే అలా మాట్లాడారన్న శ్రీధర్ బాబు


చట్టాన్ని అతిక్రమించే ఉద్దేశం ఎవరికీ లేదని వ్యాఖ్య

2



## ఎండల్లో బయటకు రావొద్దు.. ప్రజలకు మంత్రి సీతక్క సూచనలు

2



2

## మండుతున్న ఎండలు

పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

పలు ప్రాంతాల్లో 42 డిగ్రీలుగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు

ఉదయం 9 నుంచి భానుడి భగభగ

గురువారం నుంచి మరింత పెరగనున్న ఎండల తీవ్రత

## గురుకుల పాఠశాలలకు
# శ్రీకారం చుట్టాం

**మొదటి పేజీ తరువాయి**

తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గం, కల్లూరు మండలం చెన్నూరులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మొదటి విడతలో 70 నియోజకవర్గాల్లో రూ. 200 కోట్లతో ఈ సమీకృత గురుకుల పాఠశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి వెల్లడించారు. ఈ ప్రాజెక్టులు కేవలం శిలాఫలకాలకే పరిమితం కాకుండా, నిర్ణీత సమయంలోగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కల్లూరును ప్రత్యేక నియోజకవర్గంగా మార్చడం అనేది కేంద్ర ప్రభుత్వం చేపట్టే నియోజకవర్గాల పునర్విభజన సమీకరణలపై ఆధారపడి ఉంటుందని వివరించారు. సత్తుపల్లి ప్రాంతంలో మూడు పెద్ద ఆసుపత్రులు ఏర్పాటు చేయబోతున్నామని, పెండింగ్‌లో ఉన్న ఆసుపత్రుల నిర్మాణాలను పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. ఆర్థిక సవాళ్లు ఎదురైనా రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 బోనస్ వంటి పథకాలకు, విద్య, వైద్యానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, జిల్లా కలెక్టర్ అనుదీప్, అడిషనల్ కలెక్టర్ శ్రీజతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ధైర్యం చెప్పేందుకే
# అలా మాట్లాడారు

**మొదటి పేజీ తరువాయి**

రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా పెద్ద దుమారం రేపాయి. మంథనిలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ కార్యకర్తలను ఎవరైనా బెదిరిస్తే "అడ్డంగా నరుకుతాం" అంటూ చేసిన వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఈ వివాదంపై స్పందిస్తూ వివరణ ఇచ్చారు. రాజ్ ఠాకూర్ శాంతిని కోరుకునే వ్యక్తి అని, ప్రస్తుతం కాంగ్రెస్ కార్యకర్తలను చాలా మంది బెదిరిస్తుండటంతో వారికి ధైర్యం చెప్పే క్రమంలోనే ఆయన ఆవేశంగా మాట్లాడారని మంత్రి సమర్థించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా కార్యకర్తలు తమ బాధలు చెప్పుకున్నప్పుడు వారిలో భరోసా నింపేందుకు అలా స్పందించాల్సి వచ్చిందని తెలిపారు. శాంతికి విఘాతం కలిగించే ఆలోచనలు ఎవరు చేసినా తమ ప్రభుత్వం ఖండిస్తుందని, చట్టాన్ని అతిక్రమించే ఉద్దేశం ఎవరికీ లేదని మంత్రి స్పష్టం చేశారు.

**అసలేం జరిగిందంటే?..**

మంథనిలో జరిగిన ఒక సమావేశంలో రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. "మంథనిలో ప్రతిరోజూ శ్రీధర్ బాబు ఉండకపోవచ్చు. కానీ కార్యకర్తలను ఎవరైనా బెదిరిస్తే మేము 2 గంటల్లో ఇక్కడికి వస్తాం. ఎవరైనా అడ్డంగా మాట్లాడితే వారిని అడ్డంగా నరుకుతాం" అని వ్యాఖ్యానించారు. ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి హింసాత్మక వ్యాఖ్యలు చేయడం సరికాదంటూ విపక్షాలు మండిపడుతున్నాయి.

## నన్ను కూడా ఇరికించాలని
# చాలా ట్రై చేశారు

**మొదటి పేజీ తరువాయి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలపై కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి ఘాటుగా స్పందించారు. గాంధీ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీజేపీ నేతల ఆరోపణలకు ఎలాంటి విలువ లేదని కొట్టిపారేశారు. నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) వల్ల దక్షిణాది రాష్ట్రాలకు, ముఖ్యంగా తెలంగాణకు జరిగే అన్యాయాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని, అది జీర్ణించుకోలేకనే బీజేపీ నేతలు ఆయన్ని వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నారని జగ్గారెడ్డి విమర్శించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై వస్తున్న భూ దందాల ఆరోపణల్లో వాస్తవం లేదని అన్నారు. గతంలో తనపై కూడా ఇలాంటి ఆరోపణలు చేశారని, అయితే ఎలాంటి ఆధారాలు చూపించేకపోయారని ఎద్దేవా చేశారు. ఆ తర్వాత కూడా తనను ఎక్కడో ఒకచోట ఇరికించాలని తెగ ట్రై చేశారని... కానీ, సాధ్యం కాకపోవడంతో చాలా నిరాశ చెందారని అన్నారు. సమస్యల ప్రాతిపదికన చర్చించకుండా కేవలం బురదజల్లడమే లక్ష్యంగా బీజేపీ నేతలు వ్యవహరిస్తున్నారని, ఇది సరికాదని ఆయన హితవు పలికారు. రేవంత్ రెడ్డి చేస్తున్న పోరాటం రాష్ట్ర ప్రయోజనాల కోసమని, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయనకు అండగా ఉంటాయని జగ్గారెడ్డి పునరుద్ఘాటించారు

# అంబేద్కర్ అసమానతలు లేని సమాజాన్ని కోరుకున్నారు

**మొదటి పేజీ తరువాయి**

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అంబేద్కర్ అంటేనే ధైర్యం అని అన్నారు. పేదల తలరాతను మార్చగలిగే శక్తి భారత రాజ్యాంగానికి ఉందని పేర్కొన్నారు. అసమానతలు లేని సమాజాన్ని కోరుకున్న అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరం ప్రయత్నిద్దామని పిలుపునిచ్చారు. ఈరోజు తెలంగాణ ప్రత్యేక తెలంగాణగా ఏర్పడిందంటే అది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే అని పేర్కొన్నారు. రాజ్యాంగంలో ఆర్టికల్ 3 లేకపోతే, ఆ రాజ్యాంగం మనకు శక్తిని ఇవ్వకపోతే తెలంగాణ ఉద్యమానికి నైతిక పునాది లేకపోయేదని అన్నారు. అంబేద్కర్ ఇచ్చిన ధైర్యంతో మనం ఈ ప్రభుత్వంపై కూడా పోరాడి పేదవారికి న్యాయం చేయాలనుకుంటున్నామని అన్నారు. ఈ భూమి మీద అంబేద్కర్ వ్యతిరకులు ఎవరైనా ఉన్నారా అంటే అది కేవలం రేవంత్ రెడ్డి మాత్రమేనని ఆరోపించారు. ప్రభుత్వానికి ఇప్పటికైనా బుద్ధి రావాలని కవిత అన్నారు.

## కరవు ఏర్పడితే కాంగ్రెస్
# ప్రభుత్వమే కారణం

**మొదటి పేజీ తరువాయి**

మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రాణహిత జలాల వినియోగానికి తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మించడంలో ప్రభుత్వం చొరవ చూపడం లేదని జీవన్ రెడ్డి విమర్శించారు. ప్రస్తుత సాగునీటి అవసరాలకు మేడిగడ్డ ప్రాజెక్టును తక్షణమే పునరుద్ధరించడం ఒక్కటే మార్గమని సూచించారు. ఇప్పటికే మూడు వ్యవసాయ సీజన్లు గడిచిపోయాయని, జాప్యం చేస్తే రైతులకు తీరని నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ పునర్నిర్మాణానికి కేసీఆర్ స్ఫూర్తిప్రదాత అని, మేడిగడ్డలో చిన్న సాంకేతిక లోపాన్ని అడ్డం పెట్టుకుని ఆయనను దోషిగా చిత్రీకరించడం సరికాదని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా మేడిగడ్డ పనులు పూర్తి చేయకపోతే రాబోయే కరవుకు కాంగ్రెస్ పార్టీయే జవాబుదారీ కావాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

# మండుతున్న ఎండలు

**మొదటి పేజీ తరువాయి**

తెలంగాణ రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారింది. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు పైగా నమోదవుతున్నాయి. ఉదయం తొమ్మిది గంటల నుంచే భానుడి భగభగతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆదిలాబాద్, మహబూబ్ నగర్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, హైదరాబాద్, నిర్మల్, కరీంనగర్, వనపర్తి, కొమురంభీమ్ తదితర జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో బుధవారం వడగాలులు వీచే అవకాశం ఉంది. రేపు, ఎల్లుండి ఉత్తర, దక్షిణ తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఎండ తీవ్రత 41 నుంచి 44 డిగ్రీల వరకు ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈరోజు ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, రేపు ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. గురువారం నుంచి ఎండల తీవ్రత మరింత ఎక్కువ కానున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.

## బంట్రోతులుగా చూసిందే
# కాంగ్రెస్ పార్టీ

**మొదటి పేజీ తరువాయి**

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లులపై ఆయన మీడియాతో మాట్లాడుతూ, పునర్విభజన జరిగితే ఇప్పుడు వచ్చిన కేంద్రమంత్రి పదవులు కూడా రాబోవని, బంట్రోతులుగా మారుతారని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అసహనం వ్యక్తం చేశారు. తెలుగు ప్రజలను బంట్రోతులుగా చూసిందే కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. అంజయ్య, ఇతర ముఖ్యమంత్రులను కాంగ్రెస్ పార్టీ ఎలా అవమానించిందో అందరికీ తెలుసని అన్నారు. జనాభా ప్రాతిపదికన పెంచితే దక్షిణాదికి నష్టమని ఇన్నాళ్లు అన్నారని, ప్రతి రాష్ట్రంలో కనీసం 50 శాతం సీట్లు పెంచుతుంటే కూడా రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దక్షిణాదికి బీజేపీ కీలక పదవులు ఇవ్వలేదని రేవంత్ రెడ్డి చెప్పిన వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి స్పందించారు. ఉపరాష్ట్రపతి పదవులు చేపట్టిన వెంకయ్యనాయుడు, సీపీ రాధాకృష్ణన్ దక్షిణాదివాళ్లు కాదా అని ప్రశ్నించారు. ఎంపీ లక్ష్మణ్ ఉత్తరాదికి వలసపోతారని విమర్శించడం విడ్డూరంగా ఉందని అన్నారు. రాహుల్ గాంధీ ఉత్తరప్రదేశ్ వదిలిపెట్టి కేరళకు రాలేదా అని నిలదీశారు. దక్షిణాది ముఖ్యమంత్రులు ఢిల్లీకి వెళితే రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి రేవంత్ రెడ్డి పంపించే డబ్బుతోనే కాంగ్రెస్ పార్టీ నడుస్తోందని విమర్శించారు. జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన చేస్తే దక్షిణాది నష్టపోతుందనే ఆలోచనతో మోదీ రాష్ట్రాలకు కనీసం 50 శాతం సీట్లు పెంపు ప్రతిపాదన తీసుకువచ్చారని తెలిపారు. కానీ గతంలో ఉత్తరాది రాష్ట్రాలకు ఎక్కువ సీట్లు కేటాయించింది కాంగ్రెస్ పార్టీయేనని ఆరోపించారు. ఈసారి జనగణనతో పాటు కులగణన చేస్తున్నట్లు చెప్పారు. దీనికి సమయం తీసుకుంటుందని కిషన్ రెడ్డి అన్నారు.

# సంబంధం లేకపోయినా నోటీసులు పంపడం సిగ్గుచేటు

**మొదటి పేజీ తరువాయి**

మంత్రి సీతక్కపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత సత్యవతి రాథోడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సెల్ ఫోన్ల కొనుగోలులో భారీ కుంభకోణం జరిగిందన్న సత్యవతి... సీతక్క తన నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. మార్కెట్లో రూ. 6,000 ధర ఉన్న ఫోన్లను రూ. 14,000 పెట్టి కొన్నట్లు చూపడం అవినీతి కాదా? అని ప్రశ్నించారు. ఈ కొనుగోళ్లపై ధైర్యం ఉంటే తక్షణమే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంతో ఎలాంటి సంబంధం లేకపోయినా కేసీఆర్‌కు నోటీసులు పంపడం సిగ్గుచేటని విమర్శించారు. కేవలం డైవర్షన్ రాజకీయాల కోసమే ఇలాంటి పనులు చేస్తున్నారని మండిపడ్డారు. మీకు, మీ ప్రభుత్వానికి అభివృద్ధి చేయడం సాధ్యం కాదని... ఆంధ్రప్రదేశ్‌లో 5జీ ఫోన్లకు సంబంధించిన ఫొటోలను తెలంగాణలో పంపిణీ చేసినట్లుగా చూపిస్తూ అబద్ధపు ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. ఒక మహిళా మంత్రిగా ఉండి సీతక్క మాట్లాడే తీరు సరిగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పార్టీ మహిళా కార్యకర్తలకు కూడా సమాధానం చెప్పడం తెలుసని, తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు.

## కాంగ్రెస్ వైఫల్యాలపై
# పోరాట కార్యాచరణ

**మొదటి పేజీ తరువాయి**

వచ్చే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ తన భవిష్యత్ కార్యాచరణను ప్రకటించింది. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వంపై రాబోయే పోరాటాల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఏప్రిల్ 20న జగిత్యాలలో నిర్వహించే బహిరంగ సభకు పార్టీ అధినేత కేసీఆర్ హాజరుకానున్నారని కేటీఆర్ తెలిపారు. అనంతరం ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించబోతున్నట్టు వెల్లడించారు. మే, జూన్ నెలల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యలపై తొలుత దృష్టి సారించబోతున్నట్లు స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన డిక్లరేషన్లను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు. ఏయే ప్రాంతాల్లో ఏయే హామీలు ఇచ్చారో, తిరిగి అదే ప్రాంతాల్లో సభలు పెట్టి ప్రజలకు వాస్తవాలను వివరిస్తామని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కేవలం రాజకీయాల కోసమే వాడుకుందని మండిపడ్డారు. అంబేద్కర్ పార్లమెంటుకు వెళ్లకుండా అడ్డుకోవడమే కాకుండా, ఆయనకు భారతరత్న ఇవ్వడంలోనూ, పార్లమెంటులో ఫొటో పెట్టడంలోనూ కాంగ్రెస్ నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని సందర్శించకుండా గేట్లు వేస్తే, తాము హెచ్చరించిన తర్వాతే గేట్లు తెరుచుకున్నాయని గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఎస్సీ, ఎస్టీలు మోసపోయారని, వెయ్యికి పైగా గురుకులాల్లో సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఈ అరాచక పాలనపై బీఆర్ఎస్ గట్టిగా నిలదీస్తుందని అన్నారు.

# కవిత ప్రశ్నలకు సమాధానాలు చెప్పు

**మొదటి పేజీ తరువాయి**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై, ఆ పార్టీ అగ్రనేతలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం దోపిడీకి గురైందని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు పదవులు కోల్పోయి విలవిలలాడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాదయాత్ర చేస్తాననడంపై స్పందిస్తూ... ఆయన ఏం చేసినా రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్‌ను క్షమించే పరిస్థితి లేదని అన్నారు. పదేళ్లలో చేసిన అరాచకాలపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని పేర్కొన్నారు. కేటీఆర్ పాదయాత్రకు వెళ్లే ముందు, తన చెల్లెలు కవిత అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. సంతోష్ రావు సంతోషం వెనుక ఉన్న రహస్యం ఏంటి? హరీశ్ రావు ఆనందం వెనుక ఉన్న దోపిడీ ఎంత? అనే విషయాలు కవిత ద్వారానే బయటపడుతున్నాయని సెటైర్లు వేశారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి ఫాంహౌస్‌లో విశ్రాంతి తీసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అడుగుతున్న ఆర్థిక లెక్కలకు సమాధానం చెప్పలేక కేసీఆర్ అండ్ కో సతమతమవుతున్నారని అన్నారు. పదేళ్లపాటు అధికార ముసుగులో అడ్డగోలుగా దోపిడీ చేసిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు ప్రజల ఆదరణ కోల్పోయి పిచ్చిమాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

**మొదటి పేజీ తరువాయి**

# బీజేపీ కుట్రలు చేస్తోంది

ప్రభుత్వంలో దళితులకి అత్యంత ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోందని విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సమాన అవకాశాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపవచ్చని అంబేడ్కర్ మార్గదర్శనం చేశారని రేవంత్ రెడ్డి అన్నారు. గాంధీ, అంబేడ్కర్ దేశానికి రెండు కళ్ల లాంటివారని కొనియాడారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారని, బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేడ్కర్ కృషి చేశారని పేర్కొన్నారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. పేదలకు నాణ్యమైన విద్య కోసం గతంలో లేని విధంగా చర్యలు చేపట్టామని, తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్ మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నామని, పదేళ్ల విధ్వంసం వందేళ్ల నష్టానికి దారి తీసిందని వెల్లడించారు.

తెలంగాణ రాష్ట్రానికి తీరని నష్టం : కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందిందని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ బిల్లును లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని ఆరోపించారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారని, దక్షిణాదిన కుటుంబ నియంత్రణ వల్ల జనాభా తగ్గి సీట్లు కోల్పోయే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాల్లో దామాషా ప్రకారం 50 శాతం సీట్లు పెంచుతామన్నారని తెలిపారు. కేంద్రం ఆదేశాలు పాటించి జనాభా నియంత్రణ పాటిస్తే నష్టం చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రానికి తీరని నష్టంపై అభ్యంతరం లేవనెత్తామని స్పష్టం చేశారు. కేంద్ర నిబంధనలు పాటిస్తే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తారా సీఎం ప్రశ్నించారు. దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు పెంచుకోవడంపై పోరాడాలని పిలుపునిచ్చారు. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని అంబేడ్కర్ చెప్పారని, రాజ్యాధికారం సాధించాలంటే సీట్ల సంఖ్య పెరగాలని డిమాండ్ చేశారు. దక్షిణాది రాష్ట్రాలపై రాజకీయ కుట్ర జరుగుతోందని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ చేసి చూపిన రాష్ట్రం తెలంగాణ అని, జనగణనతో పాటు కులగణన చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని వివరించారు.

## ఎండల్లో బయటకు రావొద్దు..
# ప్రజలకు మంత్రి సీతక్క సూచనలు

**మొదటి పేజీ తరువాయి**

హైదరాబాద్ : ఎండల్లో బయటకు రావొద్దని ప్రజలకు తెలంగాణ మంత్రి సీతక్క సూచించారు. రాష్ట్రంలో తీవ్ర ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశం చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బయటకు రావొద్దని పేర్కొన్నారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల మధ్య పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. బయటకు వస్తే టోపీ, తలపాగా తప్పనిసరిగా ధరించాలని దిశానిర్దేశం చేశారు. ఎండదెబ్బ ప్రమాదమని.. ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని మంత్రి సీతక్క తెలిపారు. అధికారులు గ్రామాలు, పట్టణాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ స్థాయిలో తాగునీటి సౌకర్యాలను కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే, ఉపాధి హామీ కార్మికులకు ప్రత్యేక సూచనలు చేశారు. పనిస్థలాల్లో తాగునీటి వసతి ఏర్పాటు తప్పనిసరని తెలిపారు. ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో పని చేసే ప్రాంతాల్లో ఆయా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కార్మికుల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ జార్జి రెడ్డి 54వ వర్ధంతి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు సిపిఐ (ఎంఎల్) ఎన్డీఆర్ కార్యాలయంలో పిడిఎస్ సంస్థ స్థాపకుడు, ఉస్మానియా యూనివర్సిటీ గోల్డ్ మెడలిస్టు కామ్రేడ్ జార్జి రెడ్డి 54వ వర్ధంతి జరిగింది. ఈ సందర్భంగా జార్జిరెడ్డి చిత్రపటానికి పిడిఎస్యు ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ నాయకులు పంగ అంజయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పిడిఎస్యూ రాష్ట్ర అధ్యక్షులు పంగ రవి మాట్లాడుతూ ఉస్మానియ యూనివర్సిటీలో పిజి చదువుతున్న కాలంలో మతోన్మాదులు చేస్తున్న గుండాయి జానికి వ్యతిరేకంగా కామ్రేడ్ జార్జిరెడ్డి దృఢంగా నిలబడి క్యాంపస్ ను చైతన్యపరిచాడు, ప్రగతిశీల భావాలతో తన మేధస్సుతో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థగా పిడిఎస్ను స్థాపించాడు. యూనివర్సిటీ సైన్యం తనవెంట కదిలింది, ఎన్నికల్లో కామ్రేడ్ జార్జి రెడ్డి గెలుస్తాడని భావించిన మతోన్మాద గుండాలు కామ్రేడ్ జార్జిరెడ్డిని 1972 ఏప్రిల్ 14వ తేదీన మాటుకాసి కత్తులతో పొడిచి చంపారని తెలిపారు. కామ్రేడ్ జార్జిరెడ్డిని భౌతికంగా నిర్మూలించారే తప్ప ఆయన ఉద్యమ స్ఫూర్తిని, ధైర్య సాహసాలను, విద్యార్థుల్లో ఆయన పై ఉన్న అభిప్రాయాన్ని రూపుమాపలేకపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎఫ్ యు జిల్లా నాయకులు పి.సునీల్, నాయకులు ఎం.గణేష్, పి.సాయిలు, జి.బిక్షపతి జీ.విద్యాసాగర్, ఏ.రమేష్ మాజీ పిడిఎస్ యు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల కార్యవర్గ సంఘం సమావేశం




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆలేరు యూనిట్ కార్యవర్గ సమావేశం మండల కేంద్రంలో చింతకింది మల్లయ్య అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిలు భువనగిరి సత్యనారాయణ, జిల్లా కోశాధికారి భీష్మమ్ రెడ్డి, ఆలేరు యూనిట్ ప్రధాన కార్యదర్శి, పరిగెల రాములు, సహాయక అధ్యక్షులు బల్ల దామోదర్, కోశాధికారి వంగపల్లి మల్లేశం, సెక్రెటరీ తోట మల్లయ్య, సలహాదారులు విశ్వపట్ల బాల్ రెడ్డి, జిల్లా కౌన్సిలర్ పటేల్ సుధాకర్ రెడ్డి, మంద సోమరాజు, విశ్రాంతి ఉద్యోగులు మహేందర్ రెడ్డి,లు అందరూ పాల్గొని ఉద్యోగుల బకాయిలు, హెల్త్ కార్డులు, డిఏ లు, పిఆర్సి వివిధ అంశాలపై మాట్లాడారు. అనంతరం ఈ సమావేశానికి సహకరించిన కొంతం అంజిరెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

# యాదగిరిగుట్టలో ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

## ఘనంగా నివాళులర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదగిరిగుట్ట పట్టణంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అంబేద్కర్ విగ్రహానికి పులామాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ తర్వాత రోడ్డు భద్రత లో భాగంగా అవగహన కల్పించడం కోసం పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ..బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నాను. భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయానికి మార్గదర్శిగా, అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు డాక్టర్ అంబేద్కర్, చిన్ననాటి నుంచి ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ, విద్యను ఆయుధంగా తీసుకుని ప్రపంచ స్థాయి విద్యను అభ్యసించి, భారతదేశానికి గొప్ప దిశానిర్దేశం చేశారు. ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించేలా రాజ్యాంగాన్ని రూపొందించడం ఆయన గొప్ప కృషి.సమాజంలో ఉన్న అసమానతలను తొలగించేందుకు, కులవ్యవస్థకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం ఎన్నటికీ మరువలేనిది."విద్య పొందండి, సంఘటితమవండి, పోరాడండి" అనే ఆయన సందేశం నేటి యువతకు మార్గదర్శకం. ప్రభుత్వం కూడా అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పేదలు, దళితులు, బీసీల అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది. ప్రతి వర్గం అభివృద్ధి చెందేలా కృషి కొనసాగుతోంది. యువత అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని చదువులో ముందుండి, సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలి. సమానత్వం, సోదరభావం, న్యాయం అనే విలువలను మన జీవితంలో ఆచరించాలి.చివరగా, మనమందరం కలిసి అంబేద్కర్ ఆశయాలను పాటిస్తూ సమానత్వ సమాజాన్ని నిర్మించేందుకు కట్టుబడి ఉండాలి.

# సామూహిక ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్ఐ లింగారెడ్డి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాజపేట ఎస్ఐ వై.లింగారెడ్డి ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో ట్రాఫిక్ రూల్స్ పాటిస్తామంటూ సామూహిక ప్రతిజ్ఞ నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహాల ముందు ఈ కార్యక్రమాన్ని ఎస్ఐ చేపట్టారు. ఆయా గ్రామాలలో ప్రజాప్రతినిధులు నాయకులు యువకులు వివిధ పార్టీల ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** తుర్కపల్లి మండలం లోని జేతురం తండా గ్రామపంచాయతీలో సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ విశ్వవిఖ్యాత, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను గ్రామ పంచాయతీలో ఘనంగా నిర్వహించారు, వారు మాట్లాడుతూ తరతరాల నుంచి అసమానతులను అణిచివేతలకు పోయినటువంటి సబ్బండ వర్గల ప్రజల యొక్క బానిస సంఖ్యలను తెంచి రాజ్యాంగం రూపంలో హక్కులను అందించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి ఎనలేనిది, భారత రాజ్యాంగం రాకముందు సామాన్య ప్రజలు చదువుకునే హక్కు లేదు రాజకీయం చేసే హక్కు లేదు ఆలాంటి తరుణంలో రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన హక్కులు కల్పించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్, కరెన్సీ నోటుపైన అంబేద్కర్ ఫోటోను ముద్రించాలని, రాజకీయం ద్వారా మాత్రమే బతుకులు బాగుపడతాయి, రాజకీయంగా ముందుకు రావాలి అప్పుడే మన హక్కులు సాధించబడతాయి అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ, వార్డు సభ్యులు భద్రి నాయక్ శ్రీను నాయక్ బద్రీనాథ్ ఉపసర్పంచ్ సక్కుబాయి, సిబ్బంది అంగన్వాడి ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# సింగారంలో ఘనంగా మహనీయ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం సింగారం గ్రామంలో ఘనంగా మహనీయ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా సింగారం గ్రామంలో ఎమ్మార్పియస్, యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆకలి అవమానాలు ఎదుర్కొని ప్రపంచమే గర్వించే మేధావిగా అంబెద్కర్ ఎదిగరాని ఆయన స్ఫూర్తితో సమాజం ముందుకు నడువాలని సమ సమాజ స్థాపనకు అందరు ఏకం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, స్థానిక సర్పంచ్ పన్నాల వనజ సత్తిరెడ్డి, బీజేపీ జిల్లా కార్యదర్శి తడసిన మల్లారెడ్డి, ఎంఎస్పీ మండల కన్వీనర్ మందుల లింగ స్వామి మాదిగ, సీనియర్ నాయకులు ఇసాక్, మాజీ సర్పంచ్ జామ యాదయ్య, పర్శరాములు,మందుల కృష్ణం రాజు, అమర్, మహిపాల్, ఎం.కృష్ణ స్వామి, దాసరి చంద్రమౌళి, అంబటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# డీలిమిటేషన్ పై ముసాయిదా బిల్లు 850 స్థానాలకు పెంచటానికి వేగంగా అడుగులు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, సెంట్రల్ డెస్క్:** కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. లోక్ సభ సీట్ల పెంపు విషయంలో వేగంగా అడుగులు వేస్తున్నది. ప్రస్తుతం 543 ఉన్న లోక్ సభ సీట్లను.. 850కు పెంచాలని నిర్ణయిస్తూ.. దీనికి సంబంధించిన ముసాయిదాను ఎంపీలకు జారీ చేసింది కేంద్ర ప్రభుత్వం. ఏప్రిల్ 16 నుంచి 18వ తేదీ వరకు జరగనున్న ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో.. లోక్ సభ సీట్ల పెంపు.. డీలిమిటేషన్ కు సంబంధించిన అంశాలపై చర్చ ఉంటుందని స్పష్టం చేసింది కేంద్రం. 131 రాజ్యాంగ సవరణకు సిద్ధం అయిన కేంద్రం.. అందుకు సంబంధించి ఆర్టికల్ 55, 81 కింద సవరణ సర్క్యులర్ జారీ చేసింది కేంద్రం. 850 సీట్లకు పెరగనున్న లోక్ సభ సీట్లలో.. 35 సీట్లు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఉండనున్నాయి.పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి మరీ మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులపై చర్చించాల్సిన అవసరం ఏంటని కాంగ్రెస్ పార్టీతోపాటు ఇతర పార్టీలు ప్రశ్నిస్తున్నాయి. ఓ వైపు తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్న సమయంలోనే.. కీలకమైన మహిళా రిజర్వేషన్.. డీలిమిటేషన్ బిల్లులను తెరపైకి తీసుకురావటం రాజకీయ వ్యూహంలో భాగమే అంటున్నాయి ప్రతిపక్ష పార్టీలు.డీలిమిటేషన్ కు సంబంధించి దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. నియోజకవర్గాల పునర్విభజనతో తెలంగాణ, ఏపీ, కర్నాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని.. జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన కాకుండా.. ఆయా రాష్ట్రాల జి.ఎస్.టి, వృద్ధి రేటు, ఆదాయ వనరుల ఆధారంగా సీట్లు పెంచాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రం.. ప్రస్తుతం ఉన్న సీట్ల ఆధారంగా.. 50 శాతం అదనంగా ఇవ్వాలనే ప్రాథమిక ఆలోచన చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇలా జరిగినా దక్షిణాది రాష్ట్రాలకు సీట్లు తగ్గిపోనున్నాయి. డబ్బులు దక్షిణాది రాష్ట్రాల నుంచి వెళుతుంటే.. ఉత్తరాధి రాష్ట్రాలు పెత్తనం చేస్తున్నాయని.. ఇది అన్యాయం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, తమిళనాడు, కేరళ, కర్నాటక రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఇలాంటి టైంలోనే.. కేంద్రం హడావిడిగా ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లోనే ముసాయిదా ప్రతిపాదనను తీసుకురావటం విమర్శలకు తావిస్తోంది.



## బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం చిన్న కందుకూరు , వంగపల్లి గ్రామలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ఆవిష్కరించారు. అనంతరం జిల్లా చిన్న కందుకూరు గ్రామంలో సిసి రోడ్డు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

## నల్ల చేరువు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని నల్లచెరువు గోదావరి జలాలతో నిండి అలుగు పారుతుండటంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నల్లచెరువు నిండిపోవడం వల్ల పట్టణంలోని ప్రధాన మురికి కాలువ పూర్తిగా ప్రక్షాళనకు లోనై, స్వచ్ఛమైన కాలువగా మారుతుందని తెలిపారు. దీనివల్ల పట్టణంలో పరిశుభ్రత పెరుగుతుందని, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని చెరువు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

## రేణికుంటలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** : రాజపేట మండలం రేణికుంట గ్రామంలో మంగళవారం అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, రేణికుంట అంబేద్కర్ యువజన సంఘం అద్యక్షులు కారటే బాలు (నిరటి బాలనరసయ్య ) అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, అంగన్‌వాడి టిచర్లు, అంబేద్కర్ యువజన కమిటీ సబ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసారు. తదనంతరం అంగన్‌వాడి పిల్లల క్రీడల సామగ్రి కోసం రెండూ అంగన్‌వాడి స్కూల్ టిచర్లలకు 5000 వేల రూపాయలు అర్ధిక సహాయం చేసారు.



## దత్తాయపల్లి గ్రామంలో చెరువులు, కుంటలను నింపాలని ప్రభుత్వ విప్ కు వినతి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** : యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో చెరువులు కుంటలను గోదావరి జలాలతో నింపే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తూ మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ను స్థానిక సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ నేతృత్వంలో యాదగిరిగుట్టలోని తన నివాసంలో కలిసి లిఖిత పూర్వకంగా విజ్ఞప్తి చేయడం జరిగిందని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ విలేకరులకు తెలిపారు. దత్తాయపల్లి గ్రామంలో గల చెరువులు, కుంటలను గోదావరి జలాలతో నింపే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఈ నెల 20 వ తేదీన సంబంధిత అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి గోదావరి జలాలతో దత్తాయపల్లి గ్రామంలో గల చెరువులు, కుంటలను నింపుతానని హామీ ఇవ్వడం పట్ల గ్రామ రైతులు ప్రజల పక్షాన స్థానిక ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ కో ఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పల మల్లేష్, వార్డు సభ్యులు, నల్ల రాజు, ధ్యాన బోయిన నవీన్, గుంటి రాజు, నాయకులు, ధ్యానబోయిన పోచయ్య, గాజె మల్లేష్, గొప్ప కొండల్ రెడ్డి తదితరులు ఉన్నారు.




## బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్..

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**పటాన్చెరులో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**


**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14 :** దేశంలోని బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కులు సాధించడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని.. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని మంగళవారం పటాన్చెరు పట్టణంలోని అంబేద్కర్ కాంస్య విగ్రహానికి, బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అసమానతలు రూపుమాపి అందరికీ సమ న్యాయం అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. చిన్న రాష్ట్రాల ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్న అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని తెలిపారు.. నేటితరం యువత అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో.. ఎంపీడీవో యాదగిరి, మాజీ కార్పొరేటర్లు సపాన దేవ్, మెట్టు కుమార్ యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, రుద్రారం శంకర్, వెంకటేష్, నర్రా బిక్షపతి, శ్రీధర్ చారి, అశోక్, అఫ్జల్, శ్రీ రాములు, పృథ్వీరాజ్, వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



## అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ చేసిన కృషి స్ఫూర్తిదాయకం..

**మహనీయుడి ఆశయాలను నేటితరం కొనసాగించాలి**
**రాజ్యాంగ నిర్మాత కలలుగన్న సమ సమాజ స్థాపన దిశగా సిఎం రేవంత్ పాలన**
**నీలం మధు ముదిరాజ్**

**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14 :** సమాజంలోని అట్టడుగు స్థాయి వారి సాధికారత కోసం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేసిన కృషి మనందరికీ నేటికీ స్ఫూర్తిదాయకమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. చిట్కుల్ లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆ మహనీయుడు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలోని సామాజిక అసమానతలను తొలగించి, అణగారిన వర్గాలకు సమన్యాయం అందించాలనే లక్ష్యంతో డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో అనేక అంశాలకు చోటు కల్పించారని అన్నారు. ప్రజలంతా మొదట విద్యావంతులైతేనే ఉన్నతమైన సమాజం ఏర్పడుతుందని నమ్మి ఆ దిశగా కృషిచేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం అందరికీ దక్కేలా రాజ్యాంగ రూపకల్పన చేశారని తెలిపారు. ఆయన కల్పించిన హక్కుల తోనే నేడు మనమంతా స్వేచ్ఛగా జీవిస్తున్నామని స్పష్టం చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ కుల మత అసమానతలు లేకుండా స్వేచ్ఛగా జీవించాలని అంబేద్కర్ కలలుగన్నారని నేడు ఆ కలలను నిజం చేసే దిశగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నాడన్నారు. ఆ మహనీయుడు ఇచ్చిన స్ఫూర్తితో మనమంతా ముందుకు సాగాలని కోరారు.



## ఐలాపూర్‌లో కూల్చివేతలపై బిఆర్ఎస్ ఆగ్రహం

**కక్షసాధింపు చర్యలని ఆరోపణలు - హైకోర్టుకు వెళ్తామన్న నాయకులు**

**అమీన్పూర్, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14 :** సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలో ఇటీవల జరిగిన కూల్చివేతలపై బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రభుత్వ చర్యలను తీవ్రంగా ఖండిస్తూ పలు ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమ తాతల ఆస్తిలో ఉన్న భవనాన్ని ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా కూల్చివేయడం అత్యంత దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే నెంబర్ 148లో ఉన్న 36 గుంటల భూమి తమ కుటుంబానికి చెందినదని, అన్ని రికార్డులు సక్రమంగా ఉన్నప్పటికీ హైడ్రా అధికారులు నిబంధనలకు విరుద్ధంగా కూల్చివేతలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, శనివారం రెండో శనివారం కావడంతో ప్రజలు ఇళ్లలో ఉండే సమయాన్ని లక్ష్యంగా చేసుకుని సుమారు 2000 మంది పోలీసు బలగాలతో గ్రామంలోకి వచ్చారని తెలిపారు. ఈ చర్యలతో స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని అన్నారు. పట్టా నంబర్ ఉన్న బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కూడా కావాలనే కక్షతో కూల్చివేశారని ఆరోపించారు. అద్దెదారులకు కనీస గడువు ఇవ్వకుండా అకస్మాత్తుగా కూల్చివేతలు చేపట్టడం అన్యాయమని, భూభారతి రికార్డుల్లో పట్టా ఉన్న భూమిలోనే బిఆర్ఎస్ నాయకుడు మాణిక్ యాదవ్‌కు చెందిన భవనాన్ని లక్ష్యంగా చేసుకుని ధ్వంసం చేశారని పేర్కొన్నారు. అదే సర్వే నెంబర్‌లో ఉన్న ఇతర భవనాలను మాత్రం వదిలివేయడం ద్వారా అధికారులు పక్షపాత ధోరణి ప్రదర్శించారని విమర్శించారు. ఇంకా, మాణిక్ యాదవ్ ఇటీవల కొనుగోలు చేసిన కారును సైతం ధ్వంసం చేయడంతో పాటు అక్కడ ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్‌ను కూడా కూల్చివేశారని ఆరోపించారు. అమీన్‌పూర్ ప్రాంతంలో బిఆర్ఎస్ నాయకులను టార్గెట్ చేస్తూ ఉద్దేశపూర్వకంగా చర్యలు చేపడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధారణ ప్రజలను, పేదలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విమర్శించారు. అమీన్‌పూర్ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు పెట్టుబడులు పెట్టి తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు.



# టైం ఆఫీసు ఎదుట నల్ల చొక్కాలతో నిరసన కార్యక్రమం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం ఐ టి సి పి ఎస్ పి డి సారపాక కర్మగారంలో అడ్మిన్ బ్లాక్ ముందు జేఏసీ ఆధ్వర్యంలో భారీ ఫ్లెక్సీ తో నల్ల చొక్కాలతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ నిరసన కార్యక్రమంలో జేఏసీ నాయకులు మాట్లాడుతూ గత 13వ వేతన ఒప్పందంలో ఉన్నటువంటి పెండింగ్ సమస్యలు నేటికీ నెరవేరలేదని మరల 14వ వేతన ఒప్పందం చర్చలు నడుస్తున్న సందర్భంగా కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందం చేయాలని గుర్తింపు సంఘం వారి మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కార్మికులకు ఆమోదయోగ్యమైనటువంటి 22,000 ప్యాకేజీని తీసుకురావాలని 100% మెడికల్ ఇంప్లిమెంట్ చేయాలని నినాదాలు చేస్తూ గత 13వ వేతన ఒప్పందంలో ఉన్నటువంటి పెండింగ్ సమస్యలు అయినటువంటి షటిల్ కోర్టు నిర్మాణం జిమ్ ఏసి కార్మికులకు నూతన క్వార్టర్స్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని తెలియజేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు తీశారు. అంతే కాకుండా అనంతరం హెచ్ఆర్ మేనేజర్ దగ్గరికి వెళ్లి పెండింగ్ సమస్యలు నెరవేర్చాలని ఖాళీగా ఉన్నటువంటి నూతన కోటర్స్ లిస్టు త్వరగా పెట్టాలని అది కూడా సీనియార్టీ ప్రాతిపదికన కార్మికులందరికీ అవకాశాలు కల్పించాలని విన్నవించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసిన జేఏసీ నాయకులు.

# మాజీ ఎంపీటీసీ ఆధ్వర్యంలో ఘనంగా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన మహోత్సవం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, బి.ఆ.ర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు బూర్గంపహాడ్ మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ లో గల విజయనగర్ కాలనీలో మాజీ ఎంపీటీసీ, ఐటీసీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు కేసుపాక నరసింహారావు నేతృత్వంలో జరిగినది. ఈ యొక్క జయంతి కార్యక్రమంలో విజయనగర్ కాలనీ అంగన్వాడీ టీచర్ నాగవేణి, ఆయా వరలక్ష్మి, కాలనీవాసులు పిల్లలు పాల్గొని అంగన్వాడి పోషణ పట్వాడ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కెసుపాక నరసింహారావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త ప్రపంచ మేధావి ఆయన రాజ్యాంగం రాయటం వలన ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, అన్ని వర్గాలకు రిజర్వేషన్స్ అందుతున్నవని, బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు కష్టపడ్డ వ్యక్తి అంబేద్కర్ అని మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కేసుపాక నరసింహారావు, తేలూరి మధు, రాంబాబు, పుట్టి ప్రసాద్, మిర్యాల నరసింహారావు, గోనెల సతీష్ కుమార్, కేసుపాక మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, మరొకరికి గాయాలు




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, సిద్దిపేట జిల్లా:**
మాజీదపల్లి గ్రామశివారు లోని పెట్రోల్ బంక్ దగ్గరలో తేదీ 14.04.2026 నాడు ఉదయం 05:30 గంటలు తూప్రాన్ నుండి గజ్వేల్ వైపు వెళుతున్న గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడం వల్ల గజ్వేల్ వైపు నుండి మజిద్పల్లి వెళు తున్న ధ్వి చక్ర వాహనం పై ఉన్న మాదాపురం గ్రామం వర్గల్ మండలానికి చెందిన నీరుడి నర్సింలు తండ్రి నర్సింలు, వయస్సు 58 సం. లు అక్కడికక్కడే మృతి చెందాడు. మరియు ధ్వి చక్ర వాహనం నడుపుతున్న పీర్లపల్లి గ్రామం జగదేవపూర్ మండలానికి చెందిన ఎర్ర మల్లేష్ తీవ్రంగా గాయపడినాడు అని మృతుని భార్య అయిన నీరుడి లక్ష్మీ గారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము అని బేగంపేట సబ్ ఇన్స్పెక్టర్ మహిపాల్ రెడ్డి పత్రిక ప్రకటన లో తెలిపారు.

# అంబేద్కర్ ఆశయ సాధనలో యువత భాగస్వామ్యం కావాలి : ఎస్ఐ లింగారెడ్డి

## అన్ని గ్రామాల్లో ఆనందంగా జయంతోత్సవాలు






**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :**
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు మంగళవారం మండలంలోని అన్ని గ్రామాలలో పండుగ వాతావరణంలో ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా పాల్గొన్న ఎస్ఐ వై.లింగారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శమని, ఆయన ఆశయ సాధనలో యువత భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు నాయకులు యువకులు, స్వచ్ఛంద సంస్థలు ఉద్యోగులు అంబేద్కర్ చిత్రపటానికి విగ్రహానికి పూలమాలలు వేసారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు, రాజాపేట లో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మల్యాల భరత్ కుమార్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వీతరణ జరిగింది. విగ్రహ దాత డాక్టర్ చింతల రవి, సర్పంచి కోయ మధు, మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్, ఉపసర్పంచి నమిల కేదారి, పంచాయతీ కార్యదర్శి సాయిలు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, బిజెపి రాష్ట్ర నాయకులు రచ్చ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ దాచేపల్లి రాజు, దాచేపల్లి శ్రీనివాసులు, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూకంటి ప్రవీణ్ కుమార్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నర్సింలు, జలసాధన సమితి మండల కన్వీనర్ ఎర్రగోకుల జశ్వంత్, గుర్రం పాండు ఎర్ర గోకుల నాగార్జున, డాక్టర్ కిషన్ సింగ్, రేగు సిద్ధులు, కుమ్మరి లక్ష్మణ్, గవ్వల సిద్దేశ్వర్, చింతల కోటయ్య, కూతురు లింగం, ఎర్ర గోకుల నాగార్జున, చింతల దాస్, సట్టు నాని, చింతల కోటయ్య ఎ.ఎస్సై ప్రకాష్, పుంటికూర మహేష్, చెల్మిడి వెంకటేష్, రామగళ్ళ శ్రీనివాస్, సాధన బోయిన శంకర్, కోయ ఉపేందర్, గౌటే లక్ష్మణ్, బీరయ్య, శంకరయ్య, యువకులు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మే ఒకటి నుంచి బెల్ట్ షాపులు బంద్ చేయాలని తీర్మానం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** :
రాజపేట మే ఒకటవ తేదీ నుంచి బెల్ట్ షాపులు పూర్తిగా గ్రామంలో నిషేధించాలని యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం దూది వెంకటాపురం గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు మంగళవారం తీర్మానం చేశారు. అంబేద్కర్ జయంతి రోజున గ్రామంలో సమావేశమై పలు తీర్మానాలు చేశారు. మే ఒకటవ తేదీ లోపు బెల్ట్ షాపుల నిర్వాహకులు పూర్తిగా తమ వద్ద ఉన్న మద్యం అమ్ముకోవాలని ఆ తర్వాత గ్రామంలో పూర్తిగా బెల్ట్ షాపులు నిషేధించబడతాయని తీర్మానం చేశారు. ట్రాక్టర్లు ఉన్న యజమానులు ఇసుక కోసం గ్రామ పంచాయతీలో దరఖాస్తు చేస్తే ఆ తర్వాత తాసిల్దార్ అనుమతి తీసుకొని గ్రామానికి మాత్రమే ఇసుక సరఫరా చేయాలని సూచించారు. ఇతర గ్రామాలకు సరఫరా చేయొద్దన్నారు. చెరువులోని మట్టి, సోమ్రెడ్డి కుంట మట్టి గ్రామ అవసరాలకు తప్ప ఇతర గ్రామాలకు అమ్మడానికి వీలులేదని తీర్మానం చేశారు. ఆదర్శ నిర్ణయాలు అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.







# అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :**
యాదగిరిగుట్ట ఎమ్మెల్యే బీర్ల నివాసంలో అగ్నిమాపక వారోత్సవాలు ఏప్రిల్ 14 నుండి 20 వరకు జరిగే వారోత్సవాల పోస్టర్ ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి కె.మధుసూదన రావు అగ్నిమాపక అధికారులు అబ్దుల్ హమీద్, మధుకర్, మధుసూదన్ రెడ్డి మరియు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆలేరు పట్టణంలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించిన కుమ్మరి సంఘం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత, మహానీయ సామాజిక విప్లవకారుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని కుమ్మరి సంఘం ఆలేరు మండలం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుమ్మరి సంఘం ఆలేరు మండల అధ్యక్షులు గంగాధరి సుధీర్ కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, అంబేద్కర్ ప్రతిపాదించిన సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల పరిరక్షణ సిద్ధాంతాలు దేశ నిర్మాణానికి పునాది రాళ్లుగా నిలిచాయని తెలిపారు. బలహీన వర్గాల అభ్యున్నతి, సమాన అవకాశాలు కల్పించడంలో అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గంగాధరి పరమేశ్వర్, మీడియా విభాగం అధ్యక్షులు గంగాధరి శ్రావణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి జివిలికపల్లి సత్యనారాయణ, నాయకులు కొరుటూరి నరసింహులు, కొరటూరి బాల్ రాజ్, గంగాధరి సత్తయ్య, కొరుటూరి సిద్ధులు, గంగాధరి సాయికిరణ్, తరిగొప్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డోర్నకల్‌లో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

## రాజ్యాంగ మార్గంలో నడవాలని పిలుపునిచ్చిన డీఎస్ శ్రీనివాస్ యాదవ్




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :**
డోర్నకల్ పట్టణంలో 135వ అంబేద్కర్ జయంతి సందర్భంగా డీఎస్ శ్రీనివాస్ యాదవ్ మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమం గౌరవప్రదంగా, భక్తి శ్రద్ధలతో జరిగింది. ఈ సందర్భంగా డీఎస్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ... భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కేవలం ఒక మహానుభావుడు మాత్రమే కాకుండా, సమాజానికి దిశానిర్దేశం చేసిన మహోన్నత నాయకుడని పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి, వర్ధంతి రోజుల్లో మాత్రమే ఆయనను స్మరించడం సరిపోదని, ఆయన ఆలోచనలు, ఆశయాలు, చూపిన మార్గాన్ని మన జీవన విధానంలో అమలు చేయాలని సూచించారు. ప్రతి పౌరుడు భారత రాజ్యాంగాన్ని గౌరవించడం ఎంతో ముఖ్యమని, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను కాపాడటం ద్వారా సమాజంలో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. యువత ముఖ్యంగా అంబేద్కర్ సిద్ధాంతాలను అవలంబించి సమాజ మార్పులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

## ఆలయాన్ని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఎంబ నరసింహులు




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా, కైలాసపురం కాచారం, శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ, వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మంగళవారం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆలేరు పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు, యాదాద్రి భువనగిరి జిల్లా సాక్షి దినపత్రిక జిల్లా స్టాపర్ ఎంబ నరసింహులు కుటుంబ సమేతముగా పాల్గొని అమ్మవారికి చీరే సారే సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి యంబ నరసింహులు దంపతులను శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేసి వారి కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. ఉప్పల్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ నాగులూరి అశోక్ సుజాత లోక కళ్యానార్థం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతమును చేసి ప్రసాద పంపిణీ చేసిన అనంతరం పూజా కార్యక్రమాలకు హాజరైన భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంబ నరసింహులు కుటుంబ సభ్యులు జగదాంబ, భారతి, రోజా, రమ్యశ్రీ వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.




# అంబేద్కర్ ఆశయాల సాధనకు పిలుపు

## చిలుకోడు గ్రామ ఉప సర్పంచ్ రామనబోయిన రాజు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :**
డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామంలో 135వ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రత్యేకంగా అలంకరణలు చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్ రామనబోయిన రాజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు అపారమని కొనియాడారు. సమాజంలోని అణగారిన వర్గాలకు న్యాయం చేయడం, ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించడం ఆయన ప్రధాన లక్ష్యమని తెలిపారు. అంబేద్కర్ చూపించిన మార్గం సమానత్వం, న్యాయం, స్వేచ్ఛలకు మార్గదర్శకమని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే నేడు ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తూ తమ హక్కులను వినియోగించుకుంటున్నారని పేర్కొన్నారు. యువత అంబేద్కర్ ఆలోచనలను అవలంబించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన ఆశయాల సాధనతోనే నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని అన్నారు.

# ములకలపల్లి గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :**
డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ శిల్పి, సామాజిక న్యాయ పోరాట యోధుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని దళిత రత్నం అధ్యక్షులు బండ్ల వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. వేడుకలలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి, కేక్ కట్ చేసి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. గ్రామ ప్రజలు అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తూ ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డోర్నకల్ ఎస్ఐ వంశీదర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ వంశీదర్, మాట్లాడుతూ, అంబేద్కర్ కేవలం రాజ్యాంగ రచయిత మాత్రమే కాకుండా, సమాజంలో ఉన్న అన్యాయాలు, అసమానతలు తొలగించడానికి జీవితాంతం పోరాడిన మహానుభావుడని పేర్కొన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం ప్రతి భారత పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛలు, న్యాయం కల్పించే గొప్ప పత్రంగా నిలిచిందని తెలిపారు. విద్య, సమానత్వం, సామాజిక న్యాయం అనే విలువలను అంబేద్కర్ జీవితాంతం ప్రోత్సహించారని, ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడవాలని సూచించారు. అదేవిధంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఆదేశాల మేరకు గ్రామ ప్రజలకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, ముఖ్యంగా యువత బైక్‌పై ప్రయాణించే సమయంలో హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ డీవస్ కళావతి జగదీష్,ఉప సర్పంచ్ మోనికా రామకృష్ణ, బండ్ల కాంతి కిరణ్, శాంతి కిరణ్, రామకృష్ణ, పాండు రంగయ్య,బిక్షం,గుగులోత్ ఉపేందర్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి మహోత్సవం

## మన భద్రాద్రి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సొసైటీ వెల్ఫేర్ బూర్గంపహడ్ ఆధ్వర్యంలో




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14 భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మన భద్రాద్రి ప్రింట్ ‍ఌ ఎలక్ట్రానిక్ మీడియా వెల్ఫేర్ సొసైటీ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎడారి రమేష్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సభ్యులందరూ అంబేద్కర్ ఆశయాలపై కృతజ్ఞతాభావం వ్యక్తం చేశారు.

**రాజ్యాంగ ఆదర్శాలు మీడియాలో ప్రతిబింబించాలి**

ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు సెనగ మల్లేష్ మాట్లాడుతూ“అంబేద్కర్ ఇచ్చిన సమాన అవకాశాలు దేశానికి మూలస్తంభం. మీడియా వార్తల్లో సమానత్వం, సామాజిక న్యాయం ప్రతిఫలించాలి. కుల, మత భేదాలు లేకుండా ప్రజల సమస్యల పరిష్కారానికి మీడియా ముందుండాలి” అని స్పష్టం చేశారు. “దళితుల సమస్యలకు మీడియా మద్దతు అవసరం”కోశాధికారి బిట్ర సాయిబాబా పేర్కొన్నారు: “అంబేద్కర్ పోరాటం అణగారిన వర్గాలకు మార్గదర్శకం. పేదరికం, విద్యా లోపం వంటి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తాం. మీడియా సభ్యులకు సంఘం పూర్తి మద్దతు అందిస్తుంది” అని తెలిపారు. “ఐక్యతతోనే అసమానతల నిర్మూలన” బత్తుల వెంకటేశ్వర్లు

సిపిఐ నాయకుడు బత్తుల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు: “అంబేద్కర్ భావజాలం సమానత్వానికి ప్రతీక. సామాజిక, ఆర్థిక అసమానతల నిర్మూలనకు ఐక్యత అవసరం. మీడియా ప్రజల స్వరం కావాలి” అని అన్నారు. సభ్యుల పాల్గొనికతో చర్చలు – సంకల్పంతో ముగింపు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఎడారి రమేష్, ఉపాధక్షులు సెనగ మల్లేష్, కార్యదర్శి రవినాథ్, కోశాధికారి బిట్ర సాయిబాబా, ప్రభాకర్, గోనెల సతీష్ కుమార్, రాజశేఖర్, పోటుగంటి రాంప్రసాద్, శివరామ్, ప్రసాద్, కారం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు కూడా పాల్గొని అంబేద్కర్ ఆశయాలను స్మరించుకున్నారు.సంకల్పం: సమానత్వం సామాజిక న్యాయం భ్రాతృత్వం ఈ జయంతి సందర్భంగా మీడియా ద్వారా ఈ విలువలను ప్రజల్లో విస్తరింపజేయాలని సభ్యులు నిర్ణయించారు.

# ప్రపంచ మేధావి, బి.ఆ.ర్. అంబేద్కర్

## 135వ జయంతి వేడుకలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
పాల్వంచ పట్టణ పరిధిలోని 44వ డివిజన్ శ్రీనగర్ కాలనీ దమ్మపేట సెంటర్, శ్రీపాద కాంప్లెక్స్ దగ్గర భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, బి.ఆ.ర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు గాంధీనగర్ గ్రామ పెద్దలు కొత్తపల్లి సోమయ్య/కటుకూరి వెంకటేశ్వర్లు వీరి ఇరువూరి నేతృత్వంలో జరినవి. ఈ యొక్క జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మార్కెడ్ మాజీ డైరెక్టర్/ డి.సి.ఏం.ఎస్. మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త ప్రపంచ మేధావి ఆయన రాజ్యాంగం రాయటం వలన ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీ,అన్ని వర్గాలకు రిజర్వేషన్స్ అందుతున్నవని, బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు కష్టపడ్డ వ్యక్తి అంబేద్కర్ అని మాట్లాడినారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సిరిపురపూ లలిత కుమారి , బి.ఆ.ర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలదండ వేసినారు. 44వ డివిజన్ కార్పొరేటర్ విషంశెట్టి విశ్వేశ్వర రావు అంబేద్కర్ చిత్రపటానికి పూలదండ వేసినారు. ఈ యొక్క బీ.ఆ.ర్. అంబేద్కర్ జయంతి వేడుకలో 6 కేజీల కేక్ ను కొత్వాల శ్రీనివాసరావు, డిప్యూటీ సిరిపురపూ లలిత కుమారి, కార్పొరేటర్స్ – 44వ డివిజన్ కార్పొరేటర్ విసంశెట్టి విశ్వేశ్వరరావు, 1వ డివిజన్ కార్పొరేటర్ చిరపూ సుగుణ , ఈ యొక్క కేక్ ను కట్ చేసినారు. ఈ యొక్క అంబేద్కర్ జయంతి వేడుకలలో భాగంగా అక్షయ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు కటుకూరి శేఖర్ బాబు ముందుగా చిత్రపటానికి పాలభిషేకముతో కార్యక్రమం మొదలుపెట్టారు. ఈ యొక్క అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్నవారు. మాజీ జ.డ్పి.టి.సి. ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ వెంకన్న గౌడ్ , సిద్ధార్థ అదినేత / లెక్చరర్స్ బండి లక్ష్మణ్ , గజ్జి శ్రీనివాస్ , “ఈ” కార్యనిర్వక అధ్యక్షులు దాసరి యాకయ్య , నందిగామ జయరాజు , కొత్తపల్లి రవి కుమార్, అక్షయ స్వచ్ఛంద సంస్థ సలహాదారులు – చిలక రూబెన్ , బోల్లెపోగు రవి తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

## 135 జయంతి వేడుకలు

## ముఖ్యఅతిథిగా ఐటీసీ టీన్టీయూసీ అధ్యక్షులు కనకమేడల హరి ప్రసాద్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
మహజన కార్మిక సంఘం ఎంకేఎస్ చైర్మన్ దేపంగి గోపాల కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంకి ముఖ్య అధితులు విచ్చేసిన ఐటీసీ టీన్టీయూసీ అధ్యక్షులు కనకమేడల హరి ప్రసాద్, జనరల్ సెక్రటరీ గాదె రామకోటి రెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దేపంగి రమణయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మిరియాల ముసలయ్య ఎమ్మార్పీఎస్ యువ నాయకులు దేపంగి రామచంద్ర రావు. కనకమెడల హరిప్రసాద్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి కొబ్బరికాయల కొట్టి జయంతి వేడుకలను ప్రారంభించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ మన దేశానికి చేసినటువంటి సేవలను గుర్తు చేస్తూ రాజ్యాంగ నిర్మాణం, అంటరానితనం, కుల వివక్షత, మహిళా సాధికారత, సమానత్వం, సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ పోరాడి తన జీవితాన్ని త్యాగం చేశారని, అంబేద్కర్ అడుగుజాడల్లో విద్యా, ఐక్యత, క్రమశిక్షణ అనే నినాదంతో ప్రజలందరూ కలిసి అభివృద్ధి చెందిన భారత దేశాన్ని నిర్మించుకోవడానికి కోరుకుంటూ, తమ విలువైన సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమం లో ఎంకేఎస్ అధ్యక్షుడు దేపంగి రామకృష్ణ, జనరల్ సెక్రటరీ కోటమర్తి శ్రీనివాసరావు ,చీఫ్ వైస్ ప్రెసిడెంట్ కోటమర్తి కళ్యాణ్, సెక్రటరీ జనరల్ కత్తి కృష్ణ, ట్రేజరరి చెక్క నర్సింహా రావు, చీఫ్ సెక్రటరీ వంగూరి రమేష్, జాయింట్ సెక్రెటరీ దేపంగి నర్సింహారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేసుపాక వెంకటేశ్వర్లు (చిన్నారి),చీఫ్ సెక్రటరీ వంగూరి నరేష్, సెక్రటరీ మిరియాల రాము,
ఆర్గనైజింగ్ సెక్రటరీ రాగా రవి,జాయింట్ సెక్రటరీ కోటమర్తి రఘు,వెల్ఫేర్ డైరెక్టర్ మిరియాల శ్రీనివాస రావు, ఎం ఈ ఎఫ్ మాజీ అధ్యక్షుడు గద్దల వీరయ్య బిఆర్ఎస్ నాయకులు వెళదాస్ సాలయ్య, చెక్క నర్సింహా రావు, దార రాము, మైనర్టీ నాయకులు సోటే, చెక్క రవి,గంగపురి సుధాకర్, చెక్క పెద్ది రాజు గ్రామ ప్రజల తదితరులు పాల్గొన్నారు.

# గౌతమ్ పూర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న సర్పంచ్ కళ్యాణి ఎస్సై మనీషా**

**రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేపించిన టూ టౌన్ ఎస్ఐ మనీషా**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం గౌతం పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌతమ్ పూర్ పంచాయతీ ప్రథమ పౌరురాలు సపవట్ కళ్యాణి టూటౌన్ ఎస్ఐ మనిషా పాల్గొన్నారు. ముందుగా ముఖ్య అతిథులు వార్డు నెంబర్లు అంబేద్కర్ కు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించినారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత ప్రజలు స్వయంగా పరిపాలించుకునే విధంగా రాజ్యాంగం అవసరమైందని దేశవ్యాప్తంగా అనేకమంది మేధావులలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మాత్రమే ఆ బాధ్యతను సమర్థంగా నిర్వర్తించగల వ్యక్తిగా గుర్తించబడినట్లు వారన్నారు. భారత రాజ్యాంగం రూపకల్పనలో ఆయన చేసిన కృషి అపూర్వమని విద్య ఆర్థిక నీటిపారుదల తదితర రంగాలలో ఆయన చూపిన దురదృష్టి దేశాభివృద్ధికి పునాది అయిందని భారత రాజ్యాంగ ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు లభించాయని అంబేద్కర్ అందరివాడని కులమత బేధాలకు అతీతంగా సమానత్వ భావనను నెలకొల్పిన ఆయన ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని వారు అన్నారు. ఈ సందర్భంగా టూ టౌన్ ఎస్సై మనిషా మాట్లాడుతూ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో పాల్గొనడం నాకు చాలా సంతోషంగా ఉందని ఈరోజు ఆ మహనీయుడికి నివాళులర్పించడం అవకాశం రావడం చాలా ఆనందంగా ఉందని వారన్నారు అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించినారు. వాహనం వేగ నియంత్రణ పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించినారు ప్రజల ప్రాణ రక్షణలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని రోడ్డు ప్రమాదాల నివారణకు సామూహికంగా కృషి చేయాలని వారు ప్రజలకు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రాంతి డాన్ లక్ష్మణ్ పిసా మొబిలైజర్ పద్మ దళిత జర్నలిస్టు ఫోరం తెలంగాణ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్ వార్తా తరంగాలు స్టాఫ్ రిపోర్టర్ రత్నకుమార్ వార్డు నెంబర్లు పంచాయతీ సిబ్బంది ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు


**బిఆర్ఎస్ కొత్తూరు మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బిచ్చ నాయక్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, షాద్నగర్ :**
భారత రాజ్యాంగ నిర్మాత మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొత్తూరు మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బిచ్య నాయక్ అన్నారు. మంగళవారం కొత్తూరు మండలంలోని కోడిచర్ల గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి కొత్తూరు మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బిచ్య నాయక్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు అంబేద్కర్ జయంతిని జరుపుకుంటున్న వేళ భారతదేశ సార్వభౌమ సాధికారతను భారత రాజ్యాంగ రూపంలో ఆవిష్కరించి మన దేశం యొక్క రూపురేఖలను మార్చిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిది అని కొనియాడారు. ఒకప్పుడు సమాజంలో కొంతమందిని వెనక్కి నెట్టి వాళ్లకు అవకాశాలు ఇవ్వకుండా వారి హక్కుల ను హరించిన తరుణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ముందుకు వచ్చి సమానత్వం కోసం మరియు న్యాయం కోసం పోరాడారు. ఆయన రాసిన రాజ్యాంగం కేవలం పుస్తకం కాదు. ప్రతి మనిషికి సమాన హక్కులు ఇచ్చే శక్తి అని అందుకే ఒకప్పుడు వెనక్కి నెట్టిన వాళ్లే ఈరోజు అదే రాజ్యాంగం ముందు గౌరవంగా నిలబడుతున్నారని అన్నారు. ఆయన లేకపోతే మనకు ఈరోజు ఉన్న హక్కులు, గౌరవం ఉండేవి కాదని అందుకే ఆయన మన జీవితాల్లో శాశ్వతమైన మార్పు తీసుకొచ్చిన మహానేతగా అభివర్ణించారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు కూడా అర్పించారు. ఈ కార్యక్రమంలో కోడిచర్ల సర్పంచ్ దయ్యాలా నర్సమ్మ ఉపసర్పంచ్ ఇతమోని వెంకటమ్మ దన్నాడా జంగయ్య యాదవ్, మాణిక్యం రెడ్డి, ఇటమోని జంగయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ వంగపల్లి కి ఆహ్వాన పత్రిక

## అందజేసిన డిఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** మే నెల రెండవ తారీకు శనివారం హైదరాబాదులోని త్యాగరాయ గాన సభలో డిఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరగబోయే ఉత్తమ ప్రతిభ పురస్కారాల కార్యక్రమానికి రావలసిందిగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎన్.హెచ్.ఆర్.ఎ.సిఐ. జాతీయ కార్యవర్గ సభ్యులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామికి మరియు లింకలపల్లి శ్రీనివాస్ లకు కాచారం కైలాసపురంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రాంగణంలో ఆహ్వాన పత్రికను డిఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు శ్రవణ్ ఆచార్య, సామ ప్రశాంతి, లత మరియు టైగర్ శకుంతల, లు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వంగపల్లి మాట్లాడుతూ పలు రంగాలలో ఉత్తమ సేవలు అందించిన వారిని గుర్తించి వారినీ సమాజంలో గౌరవం పెంచే విధంగా ఉత్తమ ప్రతిభా పురస్కారాలను అందజేయాలని ముందుకు వచ్చిన ఫౌండేషన్ సభ్యులను అభినందిస్తూ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య , ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ , స్త్రీ సంక్షేమ శాఖ చైర్మన్ బండ్రు శోభారాణి, టిపిసిసి జనరల్ సెక్రటరీ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, ఐవీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బా చంద్రశేఖర్, హైకోర్టు సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్ నేత, ఎల్వీ సేవా వేదిక చైర్మన్ ఎల్వీ కుమార్, వాత్సల్య ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్, కొత్తపేట శ్రీ కనకదుర్గమ్మ దేవాలయ డైరెక్టర్ బీచ జయశ్రీ రవికుమార్ తో పాటు ఎందరో అతిరథ మహారదుల ఆధ్వర్యంలో జరగబోయే ఈ కార్యక్రమానికి పలువురు సేవ తత్పరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు.

## 67 మంది యువతులకు వలపు వల..

# నకిలీ సీఐఎస్ఎఫ్ అధికారి గుట్టురట్టు






**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, మెయిన్ డెస్క్:** శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఓ నకిలీ సీఐఎస్ఎఫ్ అధికారి గుట్టు రట్టయింది. మిలటరీ యూనిఫాం ధరించి ఎయిర్‌పోర్ట్‌లో హల్‌చల్ చేస్తున్న ఒక వ్యక్తిని భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతను చెప్పిన నిజాలు విని అధికారులు నిర్ఘాంతపోయారు. వివరాల్లోకి వెళితే.. శ్రీకాకుళం జిల్లాకు చెందిన బాలకృష్ణ అనే వ్యక్తి, తాను సీఐఎస్ఎఫ్ అధికారిగా పనిచేస్తున్నానని అందరినీ నమ్మిస్తున్నాడు. అందుకోసం ఖరీదైన యూనిఫాం, నకిలీ ఐడీ కార్డులను కూడా సిద్ధం చేసుకున్నాడు. రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో అదే యూనిఫాంలో హడావిడి చేస్తూ అధికారుల కంటపడ్డాడు. అతని ప్రవర్తనపై అనుమానం వచ్చిన సిబ్బంది విచారించగా, అతను నకిలీ అధికారి అని తేలింది. 67 మంది మహిళలకు వలపు వల బాలకృష్ణ నేర చరిత్రను పరిశీలించిన పోలీసులకు షాకింగ్ విషయాలు తెలిశాయి. మ్యాట్రిమోనీ వెబ్‌సైట్లలో తన పోలీస్ యూనిఫాం ఫోటోలను అప్‌లోడ్ చేసి యువతులకు వల వేయడంలో ఇతను సిద్ధహస్తుడు. ఇప్పటి వరకు సుమారు 67 మంది మహిళలను పెళ్లి పేరుతో మోసం చేసినట్లుగా ప్రాథమిక విచారణలో తేలింది. అమాయక మహిళలను నమ్మించి వారి నుంచి భారీగా నగదు, నగలు వసూలు చేసి ఎవరికీ కనిపించకుండా పోవడం బాలకృష్ణ స్పెషాలిటీ. ఈ మేరకు నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు, అతని వద్ద ఉన్న యూనిఫాం, నకిలీ పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఆన్‌లైన్ మ్యాట్రిమోనీ సైట్లలో ఇలాంటి వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ప్రభుత్వ అధికారులు అని చెప్పేవారి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని పోలీసులు హెచ్చరించారు.

# ఉప్పరిగూడెంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**సమానత్వ సమాజ నిర్మాణానికి పిలుపు**

**సర్పంచ్ మల్లికంటి సురేష్**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :**
సీరోల్ మండలం ఉప్పరిగూడెం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మల్లికంటి సురేష్ అధ్యక్షత వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లికంటి సురేష్ మాట్లాడుతూ, దేశానికి అంబేద్కర్ చేసిన సేవలు అపూర్వమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి, సమాన హక్కులు, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ఎప్పటికీ చిరస్మరణీయమని కొనియాడారు. విద్య ద్వారా సాధికారత సాధించాలనే అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. యువత విద్యను ఆయుధంగా చేసుకుని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ గారికి ఘన నివాళులు అర్పించారు.

# పీవీటీజీల సమగ్ర సర్వేకు శిక్షణ ప్రారంభం




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో మంగళవారం పీవీటీజీ (అత్యంత వెనుకబడిన గిరిజనులు) సమగ్ర సర్వే కోసం శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఐటిడీఏ మరియు స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి మాట్లాడుతూ పీఎం జనమన్ పథకం కింద గిరిజనుల వివరాలను గ్రామస్థాయిలో సేకరించి సర్వేను సమర్థంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ పథకం ద్వారా ఆధార్, ఆయుష్మాన్ కార్డు, జన్ ధన్ ఖాతాలు, కిసాన్ క్రెడిట్ కార్డులు వంటి సేవలను అందించనున్నట్లు తెలిపారు. ఎంపికైన గిరిజన హాబిటేషన్లలో మౌలిక వసతులు, వైద్య, విద్య, తాగునీరు, రహదారులు, గృహ వసతి వంటి అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో రాథోడ్ రవీందర్ ఇతరులు సంబంధిత శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మే ఒకటి నుంచి బెల్ట్ షాపులు బంద్ చేయాలని తీర్మానం




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :**
రాజపేట మే ఒకటవ తేదీ నుంచి బెల్ట్ షాపులు పూర్తిగా గ్రామంలో నిషేధించాలని యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం దూది వెంకటాపురం గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు మంగళవారం తీర్మానం చేశారు. అంబేద్కర్ జయంతి రోజున గ్రామంలో సమావేశమై పలు తీర్మానాలు చేశారు. మే ఒకటవ తేదీ లోపు బెల్ట్ షాపుల నిర్వాహకులు పూర్తిగా తమ వద్ద ఉన్న మద్యం అమ్ముకోవాలని ఆ తర్వాత గ్రామంలో పూర్తిగా బెల్ట్ షాపులు నిషేధించబడతాయని తీర్మానం చేశారు. ట్రాక్టర్లు ఉన్న యజమానులు ఇసుక కోసం గ్రామ పంచాయతీలో దరఖాస్తు చేస్తే ఆ తర్వాత తాసిల్దార్ అనుమతి తీసుకొని గ్రామానికి మాత్రమే ఇసుక సరఫరా చేయాలని సూచించారు. ఇతర గ్రామాలకు సరఫరా చేయొద్దన్నారు. చెరువులోని మట్టి, సోమ్రెడ్డి కుంట మట్టి గ్రామ అవసరాలకు తప్ప ఇతర గ్రామాలకు అమ్మడానికి వీలులేదని తీర్మానం చేశారు. ఆదర్శ నిర్ణయాలు అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక



# అంబేద్కర్ ఆశయ సాధనకు సమిష్టి కృషి అవసరం : కలెక్టర్ హరిత

**యువత విద్యపై దృష్టి సారించి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లో మంగళవారం డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్ కె. హరిత, ప్రజాప్రతినిధులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమానత్వం, సామాజిక న్యాయం సాధన కోసం అంబేద్కర్ చూపిన మార్గంలో అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత విద్యపై దృష్టి సారించి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఎమ్మెల్యేలు అంబేద్కర్ సేవలను గుర్తుచేస్తూ ఆయన ఆలోచనలు ప్రపంచానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. అనంతరం వ్యాసరచన, ఉపన్యాస పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వ హరీష్ బాబు, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవలక్ష్మి, అధికారులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వయోవృద్ధులు డే కేర్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలి


**జిల్లా కలెక్టర్ కె.హరిత**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జూబ్లీ మార్కెట్ ఏరియాలో మహిళా, పిల్లల, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కామ్డే అనిల్, ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ మెంగ్రే ఆకాష్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధులకు డే కేర్ సెంటర్ ద్వారా మెరుగైన సేవలు లభిస్తాయని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించడంలో అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో సమన్వయంతో కృషి చేస్తుందని తెలిపారు. డే కేర్ సెంటర్ ఏర్పాటు వంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్, సెక్షన్ ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి రవి, రాజంపేట సర్పంచ్ బుర్స పోచయ్య, కౌన్సిలర్లు, వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**హైదరాబాద్ పల్స్ న్యూస్ ఏప్రిల్ 14, సిద్దిపేట జిల్లా :**
సిద్దిపేట జిల్లా వర్గల్ లో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి గ్రామ ప్రజలందరూ కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారు భారత రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక సంస్కర్తగా మరియు



దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం పోరాడిన యోధుడు అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, విద్య మరియు సంఘటిత శక్తి ద్వారానే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలని వారు పిలుపునిచ్చారు.

# పోలీసుల కళాజాతతో హూన్యతండాలో అవగాహన జాగృతి

**హెల్మెట్ తప్పనిసరి -సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: సీఐ చంద్రమౌళి**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :**
డోర్నకల్ మండలం హూన్యతండా గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన కళాజాత కార్యక్రమం ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించింది. సోమవారం రాత్రి జరిగిన ఈ కార్యక్రమాన్ని డోర్నకల్ సీఐ చంద్రమౌళి ఆధ్వర్యంలో, గ్రామ సర్పంచ్ భూక్యా కాశీరాం నాయక్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా కళాజాత బృందం సామాజిక సమస్యలపై సందేశాత్మక ప్రదర్శనలు ఇచ్చి గ్రామ ప్రజలను చైతన్యపరిచింది. ముఖ్యంగా మూఢనమ్మకాలు, మహిళలపై జరుగుతున్న వేధింపులు, అత్యాచారాలు, అలాగే అత్యవసర సేవలైన డయల్ 100 వినియోగంపై వివరించారు. సీఐ చంద్రమౌళి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత కోసం హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. గ్రామాల్లో మరియు ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాలను తగ్గించవచ్చని తెలిపారు. సైబర్ నేరాలు, గంజాయి వినియోగం, ఆన్‌లైన్ గేమింగ్ వల్ల కలిగే ప్రమాదాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించారు. అపరిచితులు లేదా అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలని, సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సర్పంచ్ భూక్యా కాశీరాం నాయక్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలు



చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సదాచార జీవనం గడపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై వంశీధర్, వార్డు సభ్యులు, పోలీసు సిబ్బంది, కళాజాత బృంద సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజపేటలో ఘనంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేటలో డాక్టర్ బాబా సాహెబ్ ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలతో ఘనంగా నివాళులర్పించారు. ముఖ్య అతిథి గా విచ్చేసిన బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ... ఈ రోజు మనం భారత రాజ్యాంగ శిల్పి, సామాజిక న్యాయ కోవిదుడు, మహానుభావుడు అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని స్మరించుకుంటున్నాం. అంబేద్కర్ జీవితమే ఒక సందేశం – సమానత్వం, స్వాభిమానము, విద్య, హక్కుల కోసం పోరాటం.అంబేద్కర్ జీవితానికి సంబంధించిన పంచ క్షేత్రాలు మనకు ప్రేరణగా నిలుస్తాయని రచ్చ శ్రీనివాస్ అన్నారు. అవి కేవలం ప్రాంతాలు కాదు అవి ఆయన జీవితం చెప్పే గొప్ప సందేశాల ప్రతీకలు.

**మొదటిది – జన్మభూమి (మహూ, మధ్యప్రదేశ్)**
అక్కడే అంబేద్కర్ జన్మించారు. చిన్ననాటి నుంచే అన్యాయాలను ఎదుర్కొన్న ఆయన, సమాజాన్ని మార్చాలనే సంకల్పాన్ని పెంపొందించుకున్నారు.
రెండవది – విద్యాభూమి (లండన్, కొలంబియా యూనివర్సిటీ)
విద్యే శక్తి అని నిరూపించిన అంబేద్కర్ ప్రపంచ స్థాయి విద్యను సంపాదించి, భారతదేశానికి ఒక గొప్ప దార్శనికుడిగా నిలిచారు.
మూడవది – దీక్షాభూమి (నాగ్‌పూర్) ఇక్కడే ఆయన బౌద్ధ ధర్మాన్ని స్వీకరించారు. ఇది ఒక ఆత్మగౌరవ విప్లవం... సమానత్వానికి ఆయన ఇచ్చిన కొత్త దిశ. నాలుగవది – మహాపరినిర్వాణ స్థలం (ఢిల్లీ)
దేశానికి సేవ చేసిన మహానుభావుడు ఇక్కడే తన చివరి శ్వాస విడిచారు. ఆయన ఆలోచనలు మాత్రం శాశ్వతంగా మన మధ్య ఉన్నాయి.

**ఐదవది – చైత్యభూమి (ముంబై)**
ఇది ఆయనకు అంకితమైన స్మారక స్థలం. ప్రతి భారతీయుడు వెళ్లి ఆయనకు నివాళి అర్పించే పవిత్ర క్షేత్రం. ఈ పంచ క్షేత్రాలు మనకు ఒక స్పష్టమైన సందేశం ఇస్తాయి "విద్య పొందాలి, సంఘటితం కావాలి, పోరాడాలి" అనే అంబేద్కర్ మార్గాన్ని అనుసరించాలి. ఈ రోజు భారతీయ జనతా పార్టీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెడుతూ, సామాజిక న్యాయం, పేదల అభివృద్ధి, మహిళా సాధికారత కోసం కృషి చేస్తోందనీ శ్రీనివాస్ అన్నారు.మనందరం కలిసి అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి. సమానత్వం ఉన్న సమాజం నిర్మించడం మన బాధ్యత. ఈ కార్యక్రమంలో రాజపేట బిజెపి సర్పంచ్ కోయ మధు, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు



సాధనబోయిన శంకర్, సీనియర్ నాయకులు దాచేపల్లి శ్రీనివాస్, చలమలపల్లి లక్ష్మణ్, ఎర్రగోకుల వినోద్, చిగుళ్ల బీరయ్య, జన్నా సిద్ధులు, సంఘం మధు, వేణు, గవ్వల సిద్ధేశ్వర్, చింతల కిష్టయ్య, సోమసాని చంద్రం, బోనాల కర్ణాకర్, ప్రవీణ్, సాయి, రాహుల్ సింగ్, మల్యాల భరత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సి పరీక్షాలకు నూరు శాతం విద్యార్థుల హాజరు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** నెలరోజుల పాటు జరిగిన ఎస్ఎస్సి పరీక్షలు సోమవారం రోజు ముగిసాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా నూరు శాతం విద్యార్థుల హాజరుతో పాటు ప్రశాంతంగా కొనసాగాయి. రాజపేట మండలంలోని మూడు ఎస్ఎస్సి పరీక్షా కేంద్రాలను మొదటిరోజు తహసీల్దార్ వల్లపు ప్రదీప్, ఫ్లయింగ్ స్క్వాడ్ శరత్ యామిని బృందం వేరువేరుగా ఆకస్మికంగా సందర్శించారు. 3 సెంటర్లలో విద్యార్థులు 100% హాజరు అయ్యారు. పీఎం శ్రీ రాజపేట కేంద్రంలో 188 మంది విద్యార్థులు, రాజపేట బాలికల ఉన్నత పాఠశాల కేంద్రం లో 152 మంది విద్యార్థులు, రఘునాథపురం పరీక్షా కేంద్రంలో 93 మంది విద్యార్థులు హాజరయ్యారు. మండల తహసీల్దార్ మూడు పరీక్షా కేంద్రాలను, ఫ్లయింగ్ స్క్వాడ్ కూడా మూడు పరీక్షా కేంద్రాలను సందర్శించి సంతృప్తి చెందారు. ఎంఈఓ చందా రమేష్ మాట్లాడుతూ ప్రశాంత



వాతావరణంలో నూరు శాతం హాజరుతో ఎస్ఎస్సి పరీక్షలు జరగడం సంతోషంగా ఉందని సహకరించిన, బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు చెప్పారు. ఆయా కేంద్రాలలో గల పరీక్ష చీఫ్ సూపరిండెంట్ లు తద్క రాజు , కె. మనోజ్ కుమార్, జే. ప్రభాకర్ లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ బి.వసంత, ఎస్.విజయలక్ష్మి, బి.పరమేష్ లు పాల్గొన్నారు. పరీక్షలు ముగిసిన రోజు విద్యార్థులు ఆనందంగా మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించనున్నట్లు ధీమాగా తెలిపారు.

# అన్నివర్గాలకు సమన్యాయం చేసిన మహా యోదోడు అంబేద్కర్......!

**- కోహీర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్**
**- కోహీర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**



**జహీరాబాద్ ఏప్రిల్ 14 హైదరాబాద్ పల్స్ న్యూస్ :**
దేశ స్వతంత్రనంతరం రాజ్యాంగ నిర్మాణం కమిటీలో డా బాబా సాహెబ్ అంబెడ్కర్ ముందు చూపుతో అన్ని వర్గాల వారికీ న్యాయం జరిగిందని, బడుగు బలహీన వర్గాల వారికీ అన్ని రంగాల్లో ప్రతినిధ్యం కల్పించిన ఘనత డా అంబెడ్కర్ దే అని కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ అన్నారు. సంగారెడ్డి జిల్లా శాసన సభ పరిధి కోహిర్ పట్టణంలో కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి వారి కోహిర్ చౌకి లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మహత్తర విలువలను మన రాజ్యాంగం ద్వారా అందించిన మహనీయుడని ఆయన కొనియాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చూపిన మార్గం సమాజానికి ఎల్లప్పుడూ దిశానిర్దేశం చేస్తూనే ఉంటుందని పేర్కొన్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అందరికీ సమాన అవకాశాలు కల్పించే సమాజ నిర్మాణం కోసం మనమంతా కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు.



Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.

## పాకిస్థాన్‌లో దిగ్భ్రాంతికర ఘటన..

# ఆసుపత్రి నిర్లక్ష్యానికి 331 మంది పిల్లలకు హెచ్ఐవీ

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14 :** ప్రాణాలు పోయినా పరవాలేదు కానీ.. ఖర్చు మిగిలాలన్న అమానవీయ ఆలోచనో లేక ఘోరమైన అజ్ఞానమో తెలీదు కానీ పాకిస్థాన్‌లోని ఓ ప్రభుత్వాసుపత్రి చేసిన పాపానికి వందలాది మంది చిన్నారులు ప్రాణాంతక వ్యాధితో బాధ పడుతున్నారు. ముఖ్యంగా అక్కడి టౌన్సాలోని ఓ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది.. కేవలం ఒక్క సిరంజీని వందలాది మందికి వాడి ఏకంగా 331 మంది పసికూనల రక్తంలోకి హెచ్ఐవీ విషాన్ని ఎక్కించింది. ఆసుపత్రి గోడల మధ్య రహస్యంగా సాగుతున్న ఈ మృత్యు క్రీడను బీబీసీ ఇన్వెస్టిగేషన్ బయట పెట్టగా.. ప్రపంచం మొత్తం దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోంది.అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న వారికి అండగా నిలుస్తూ.. మెరుగైన వైద్య చికిత్సలు అందించాల్సి వైద్యులే నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఫలితంగా వందలాది మంది చిన్నారుల జీవితాలు నాశనం అయ్యాయి. ముఖ్యంగా పాకిస్థాన్‌లోని ఓ ప్రభుత్వ ఆసుపత్రిలోని సిబ్బంది.. ఒకే సిరంజీని పదేపదే వాడటం వల్ల ఏకంగా 331 మంది చిన్నారులు ప్రాణాంతక హెచ్ఐవీ బారిన పడ్డారు. బీబీసీ ప్రతినిధులు చేపట్టిన రహస్య విచారణలో బయటపడిన ఈ దిగ్భ్రాంతికర వాస్తవాలు.. ప్రపంచవ్యాప్త ఆరోగ్య సంస్థలను ఉలిక్కిపడేలా చేస్తున్నాయి.

**ఒక్క సిరంజీతో 331 మంది జీవితాలు నాశనం..**

పాకిస్థాన్‌లోని టిహెచ్‌క్యూ ఆసుపత్రి టౌన్సాలో ఇన్ఫెక్షన్ కంట్రోల్ వైఫల్యాలను తాజాగా బీబీసీ వెలుగులోకి తెచ్చింది. 2024 నవంబర్ నుంచి అక్టోబర్ 2025 మధ్య కాలంలో ఈ ప్రాంతంలో చిన్నారులకు హెచ్ఐవీ సోకడంపై స్థానిక వైద్యుడు డాక్టర్ గుల్ కైస్రానీ అనుమానం వ్యక్తం చేయడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. దర్యాప్తులో తేలిన గణాంకాల ప్రకారం.. కనీసం 331 మంది చిన్నారులు కేవలం ఆసుపత్రి నిర్లక్ష్యం వల్లే వైరస్ బారిన పడ్డారు.

**రహస్య కెమెరాతో అసలు విషయాలు వెలుగులోకి..!**

ఆసుపత్రిలో సుమారు 32 గంటల పాటు చిత్రీకరించిన రహస్య ఫుటేజీ ద్వారా సిబ్బంది నిర్లక్ష్యం వెలుగులోకి వచ్చింది. ముఖ్యంగా వారంతా అత్యంత ప్రమాదకర పద్ధతులను పాటిస్తున్నట్లు వెల్లడి అయింది. ఒక రోగికి వాడిన సిరంజీనే తిరిగి మందు సీసాల్లో ముంచుతూ.. అదే మందును వేరే పిల్లలకు ఎక్కించడం కనిపించింది. దీని వల్లే అంత మంది పిల్లలకు హెచ్ఐవీ సోకి ఉంటుందని నిపుణలు చెబుతున్నారు. ముఖ్యంగా సూది మార్చినా.. సిరంజీ వెనుక భాగంలో వైరస్ నిల్వ ఉంటుందని.. అది మొత్తం మందు బ్యాచ్‌ను కలుషితం చేస్తుందని వివరిస్తున్నారు. అలాగే వాడిన సూదులను కౌంటర్లపైనే వదిలేయడం, గ్లౌజులు లేకుండానే ఇంజెక్షన్లు ఇవ్వడం వంటి ఘోర తప్పిదాలు కూడా ఈ రహస్య వీడియోల్లో వెలుగులోకి వచ్చాయి.హెచ్ఐవీ సోకడం వల్ల ఎనిమిదేళ్ల మహమ్మద్ అమీన్ అనే బాలుడు ప్రాణాలు కోల్పోయాడు. అయితే అతడికి హెచ్ఐవీ నిర్ధారణ అయిన కొద్దిరోజులకే తీవ్ర జ్వరం, భరించలేని నొప్పి రాగా.. అతను చనిపోయాడు. అతని సోదరి ఆస్మా కూడా ఇప్పుడు అదే మహమ్మారితో పోరాడుతోంది.




సాధారణ జ్వరానికి చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తే.. అక్కడ కలుషితమైన ఇంజెక్షన్ల ద్వారా తమ పిల్లలకు ఈ ప్రాణాంతక వ్యాధి సోకిందని ఆ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరు అవుతున్నారు.

**తప్పు ఒప్పుకోని అధికారులు**

ఇంతటి బలమైన సాక్ష్యాలు ఉన్నప్పటికీ.. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఖాసిం బుజ్దార్ మాత్రం తమ తప్పు లేదని వాదిస్తున్నారు. ఆ వీడియోలు నకిలీవని.. ఎవరో కావాలని సృష్టించినవని కొట్టిపారేయడం గమనార్హం. అయితే వైరాలజీ నిపుణులు మాత్రం ప్లాస్టిక్ సిరంజీలను పునర్వినియోగించడం వల్ల వైరస్ వ్యాప్తిని ఆపడం అసాధ్యమని స్పష్టం చేస్తున్నారు.

## ఎమ్మార్పియస్, ఎంఎస్పీ , బీసీ సంఘాల ఆధ్వర్యంలో

# భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 135 వ జయంతి

**అసమానతలు, దురహంకారంపై అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు బాబాసాహెబ్**

**ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ**


**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం** ఆత్మకూర్ (యం) మండల కేంద్రంలో ఎమ్మార్పియస్, ఎమ్మెస్పీ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో మహానీయ బాబా సాహెబ్ డా, బీ.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ని ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఏ ఒక్క వర్గానికో సొంతం కాదు. ఆయన అందరివాడు. ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని రచించి ప్రజల అవసరాలు, హక్కులను తెలిపిన మహా నాయకుడు. వారికి రిజర్వేషన్లు, హక్కులు కల్పించడమే కాదు. విధులను కూడా సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎవరెవరికీ ఎంత రిజర్వేషన్ల ఉండాలి ఎంత వేతనాలు తీసుకోవాలో, సమాజంలో ఎలా నడుచుకోవాలో రాజ్యాంగంలో క్లుప్తంగా వివరించారని 'బాబాసాహెబ్'గా ప్రసిద్ధి పొందిన భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ దేశంలోని అణగారిన వర్గాల ఆర్థిక, సామాజిక సాధికారికతకోసం తన జీవితం చివరి వరకూ పోరాటం చేశారు. రాజ్యాంగ పరిషత్తు సభ్యునిగా అంబేడ్కర్ విశేష శ్రమకోర్చి రాజ్యాంగ రచన చేయడం ఆయన జీవితంలో ప్రముఖ ఘట్టం. ధర్మశాస్త్ర పండితుడు, భారత రాజ్యాంగ నిర్మాత, రాజకీయ నేత, స్వంతంత్ర భారత తొలి న్యాయ మంత్రి, జాతీయోద్యమంలో తొలి దళిత నేత, వృత్తి రీత్యా లాయరు, బౌద్ధుడు, తత్వవేత్త, మానవశాస్త్ర అధ్యయనకర్త, చరిత్రకారుడు, ప్రసంగికుడు, రచయిత, అర్థికవేత్త, పండితుడు, సంపాదకుడు, విప్లవకారుడు, బౌద్ధ ధర్మ పునరుద్ధరణకర్త ఇలా ఆ మహనీయుడి గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. బాల్యంలో అడుగడుగునా ఛీత్కారాలు, అవమానాలకు గురయి.. పేదరికాన్ని ఎదుర్కొంటూ స్వయంకృషి, స్వీయప్రతిభతో ఎదిగి స్వతంత్ర భారత తొలి కేంద్ర మంత్రి పదవిని అలంకరించే స్థాయికి చేరుకున్నారు అని తన జీవితాంతం అణగారివర్గాల గొంతుకను వినిపించి, వారి సాధికారికతకు అంబేడ్కర్ పాటుపడ్డారు. కొలంబియా వర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ నుంచి అర్థశాస్త్రంలో గౌరవ డాక్టరేట్లు, అలాగే, ప్రపంచ ప్రఖ్యాత విద్యా సంస్థల్లో న్యాయ, ఆర్థిక, రాజకీయ శాస్త్రాల్లో పరిశోధనలు చేశారు. విద్యాభ్యాసం తర్వాత ఆర్థికవేత్తగా, ప్రొఫెసర్‌గా, న్యాయవాదిగా పలు పాత్రలు పోషించారు. తరువాత జాతీయోద్యమంలోకి వచ్చారు. స్వాతంత్రం సిద్ధించిన తర్వాత దళితుల రాజకీయ హక్కులు, సామాజిక స్వేచ్ఛ కోసం పనిచేశారు. రాజ్యాంగ రచనా కమిటీ అధ్యక్షుడిగా సేవలందించి ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగం తయారీలో కీలక పాత్ర పోషించారు. అలాగే, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్థాపనలో అంబేడ్కర్ పాత్ర ఉంది. హిల్టన్ యంగ్ కమిటీకి బాబాసాహెబ్ అందించిన భావనతో ఆర్బీఐ ఏర్పాటయ్యిందని జీవితాంతం అణగారి వర్గాల కోసం పోరాడి, వారికి ఆశాజ్యోతిగా నిలిచారు. తన జీవిత చరమాంకంలో బౌద్ధ మతాన్ని స్వీకరించారు. గౌతమ బుద్ధుని బోధనలకు ప్రభావితమైన అంబేడ్కర్.. బౌద్ధుడిగా మారారు. అంటరానితనంపై ఆయన పూరించిన సమర శంఖం నేటికీ నిప్పు కణికలా జ్వలిస్తూనే ఉంది.



దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడాయన అని అటువంటి మహోన్నత వ్యక్తి జయంతి రోజున ఆయనను స్మరించుకోవడం ప్రతి ప్రజాస్వామిక వాది భాధ్యత అని అన్నారు. ఆ మహనీయుడు కలలు గన్న సమ సమాజ స్థాపనకు యస్సి, యస్ టీ, బీసి, మైనార్టీ, అగ్రవర్ణ పేదలు ఏకమై ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు యంయస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, మండల కన్వీనర్ మందుల లింగ స్వామి మాదిగ, బీసి బలహీన వర్గాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం కురుమ, వివిధ సంఘాల పార్టీల నాయకులు గజరాజు కాశీనాథ్, దయ్యాల కుమార స్వామి, ఎలాగందుల మహేష్, కొండపల్లి సాంబా, బోడ స్వామి, ఎమ్మార్పియస్ సీనియర్ నాయకులు గట్టు రాములు మాదిగ, మండల నాయకులు కానుకుంట్ల మహేష్ మాదిగ, కానుకుంట్ల నవీన్ మాదిగ, గట్టు యాదగిరిమాదిగ, వరికుప్పల కృష్ణ, రాంపల్లి ప్రదీప్,పల్సం నర్సింహ్మా గౌడ్, చామకురా ఉపేందర్ ముదిరాజ్, పైళ్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోహిర్ లో కళ్యాణ లక్ష్మీ,శాది ముబారక్ చెక్కుల పంపిణీ....!

- చెక్కులు పంపిణిచేసిన ఎంపీ.సురేష్ కుమార్ షెట్కార్
- మాజీ మంత్రి జహీరాబాద్ ఇంచార్జ్ డాక్టర్ ఏ.చంద్రశేఖర్
- పాల్గొన్న కోహిర్, జహీరాబాద్ మున్సిపల్ చైర్మెన్లు




**జహీరాబాద్ ఏప్రిల్ 14 హైదరాబాద్ పల్స్ న్యూస్ :** కోహిర్ పట్టణంలోని భారత్ ఫంక్షన్ హాల్ లో కోహిర్ మండలం, పట్టణ కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సమావేశంలో ఎంపీ సురేష్ షెట్కార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను గడిచిన రెండు సంవత్సరాల నుండి అన్ని వర్గాల ప్రజలకు అన్ని ఫలాలను అమలు చేస్తున్నా ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండాలని మరియు అభివృద్ధి పథంలో కొనసాగుతుంది అని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ యూనుస్, కోహిర్ మున్సిపల్ చైర్మెన్ అశోక్ కుమార్, వైస్ చైర్మన్ హన్నన్ జావీద్, పట్టణ అధ్యక్షులు శంషీర్ అలీ, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు ఆర్షద్ అలీ,కోహిర్ మున్సిపల్ కౌన్సిలర్లు, మండల సర్పంచులు కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# దూస దేవేంద్ర కుటుంబానికి పద్మశాలి సంఘం, కులస్తుల సాయం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండల కేంద్రంలో ఇటీవల మరణించిన దూస దేవేంద్ర కుటుంబానికి శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం రాజపేట తరపున ప్రత్యేకంగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. పద్మశాలి కులస్తుల వ్యక్తిగత ఆర్థిక సహకారంతో 15,500 రూపాయలు మృతురాలు దూస దేవేంద్ర కుటుంబ సభ్యులకు శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం రాజపేట ఉపాధ్యక్షులు ఆడెపు రాజు, బిర్రు బాల కిషన్,ల ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు. డైరెక్టర్ చుంచు నారాయణ, సహాయ కార్యదర్శులు బల్ల కృష్ణ, గర్దాసు శ్రీశైలం, సకినాల శ్రీనివాసులు, కుడికాల నరేందర్, కొంక భాస్కర్, అలక ఈశ్వర్, పెంట సత్యనారాయణ, మెరుగు ఆనందం పద్మశాలీలు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు - నివాళులు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** భారత రాజ్యాంగ శిల్పి, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను తెలంగాణ జాగృతి కార్యాలయంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యకమము అనంతరం రాష్ర కార్యదర్సి దూగంట్ల నరేష్, రాష్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడు రాము యాదవ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామిడి వెంకట్ రెడ్డి మహిళా విభాగం నాయకురాలతో కలసి తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు, సమానత్వం కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకుంటూ "ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి దిక్సూచి వంటి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్. కుల నిర్మూలన, సామాజిక సమానత్వం మరియు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి అనన్యం. బాబాసాహెబ్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదు, ఆయన యావత్ భారతదేశ గర్వకారణం," సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించడమే అంబేద్కర్ ఆశయం "చదువుకో, సమీకరించు, పోరాడు" అనే నినాదంతో బలహీన వర్గాల్లో ఆయన స్ఫూర్తిని నింపారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాల వల్లే నేడు మనం స్వేచ్ఛా వాయువులను పీల్చుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ జాగృతి రాష్ర అధ్యక్షురాలు కవితమ్మ సూచనలతో తెలంగాణ జాగృతి ఎల్లప్పుడూ అంబేద్కర్ సూచించిన సామాజిక న్యాయం మరియు సమానత్వ బాటలో నడుస్తుందని ఆయన స్పష్టం చేశారు. యువత అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

# విజయవాడలో ఉగ్రవాద నెట్‌వర్క్‌ను ఛేదించిన పోలీసులు: 11 మంది అరెస్ట్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 14, విజయవాడ :** విజయవాడ కేంద్రంగా పనిచేస్తున్న ఒక ఉగ్రవాద నెట్‌వర్క్‌ను పోలీసులు విజయవంతంగా భగ్నం చేశారు. ఈ కేసులో 11 మందిని అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, అరెస్ట్ అయిన నిందితులు ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన అల్ హకీం షకూర్ మార్గదర్శకత్వంలో యువతను ఉగ్రవాదం వైపు ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నట్లు గుర్తించారు. ఈ నెట్‌వర్క్‌కు అల్ ఖైదా, ఐసిస్ వంటి అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నాయని పోలీసులు నిర్ధారించారు. నిందితులు ఐసిస్ జెండాను ఎగురవేయాలనే లక్ష్యంతో కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఈ ఉగ్రవాద కార్యకలాపాల వెనుక ఉన్న పూర్తి స్థాయి కుట్రను ఛేదించడానికి పోలీసులు విస్తృత దర్యాప్తు చేపట్టారు.